RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :194 మంగళవారం , నవంబర్ 04, 2025, పేజీలు -20 వెల :5/-

## రాజకీయ దురుద్దేశంతోనే

## ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారు..

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరు..

ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదు..

తెలంగాణకు రికార్డు..

ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా..





ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను చేపట్టేందుకు అత్యంత కీలకమైన ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వేని సోమవారం నుంచి ప్రారంభించరు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. -మిగతా2లో

## ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ..

## 18 మంది మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో 18 మంది మృతి చెందారు. బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి. - మిగతా2లో

### చేవెళ్ల బస్సు ప్రమాదం..

### సీఎం రేవంత్ ఆదేశాలు..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్? రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ——→ 2లో

### మృతుల కుటుంబాలకు

### రూ.5 లక్షల

### చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన




ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు మృతి చెందారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు వెల్లడించారు. మిగతా2లో

## రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు

### తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ... ప్రమాదాలు జరుగకుండా రవాణా శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సోమవారం రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు మిగతా2లో




### పత్తి రైతులను తేమ పేరిట

### మోసం చేస్తున్నారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. -మిగతా2లో




### చేవెళ్ల ప్రమాదం..

### రాజకీయ నాయకులకు నిరసన సెగ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాజకీయ నాయకులను మృతుల కుటుంబ సభ్యులు నిలదీశారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య చేరుకున్నారు. దీంతో వారిని చూసిన మృతుల కుటుంబ సభ్యులు ఒక్కసారిగా.. ఆగ్రహానికి గురయ్యారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎందుకు ఆలస్యం చేశారని మండిపడ్డారు. -2లో

### సంతాపం ప్రకటించిన కేసీఆర్, కేటీఆర్, కవిత

వివరాలు2లో



### వీధి కుక్కల ముప్పుపై

### 7న ఆదేశాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రభుత్వ, ప్రభుత్వరంగ , ప్రభుత్వేతర సంస్థల పరిసరాల్లో వీధి కుక్కలకు ఆహారం అందించడం వల్ల వచ్చే ముప్పును నివారించేందుకు ఈనెల 7న ఆదేశాలు జారీ చేస్తామని సుప్రీం కోర్టు సోమవారం వెల్లడించింది. జస్టిస్‌లు విక్రమ్‌నాథ్ -2లో

### కాల్పుల విరమణపై

### మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాల్పుల విరమణపై మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో మరో ఆరు నెలల పాటు కాల్పుల విరమణను పొడిగిస్తూ మావోయిస్టు పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో లేఖ విడుదలైంది. తెలంగాణలో శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని.. అందుకు తెలంగాణ సర్కార్ కూడా స్పందించిందని పేర్కొంది. ఈక్రమంలో గత మే నెలలో ఆరు నెలల పాటు కాల్పుల విరమణను -మిగతా2లో

## ఆఫ్ఘనిస్థాన్‌లో 6.3 తీవ్రతతో భారీ భూకంపం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆఫ్ఘనిస్థాన్‌లో సోమవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. దేశంలోని అతిపెద్ద నగరాల్లో ఒకటైన మజార్-ఎ-షరీఫ్ సమీపంలో భూమి తీవ్రంగా కంపించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. ఈ భూకంపం -మిగతా2లో

### తెలంగాణ వాసులకు బిగ్ అలర్ట్..

### మళ్లీ భారీ వర్షాలు!



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా తెలంగాణలోని పలు జిల్లాలు చిగురుటాకులా వణికిపోయాయి. వరంగల్, హన్మకొండ జిల్లాలు నీట మునిగాయి. ఆ తుఫాన్ నుంచి జనాలు ఇప్పుడిప్పుడే మెల్లమెల్లగా కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ వాసులకు మరో బిగ్ అలర్ట్ వచ్చింది. హైదరాబాద్ వాతావరణ శాఖ రాష్ట్రానికి మరోసారి వర్ష సూచనలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే -మిగతా2లో

## 20 ఏండ్లే పాలనలో బీహార్‌కు బీజేపీ ఏమి చేసిందో చెప్పాలి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ ప్రియా ంకాగాంధీ బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని, కానీ.. రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రానికి వరాలు ప్రకటించే ముందు.. గత 20 ఏళ్లలో ఎన్డీయే సర్కారు ఏం చేసిందో మోదీ, అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతోనే యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోందన్నారు. ఉపాధి కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ సన్నిహిత కార్పొరేట్‌లకు అప్పగించారని ఆరోపించారు. “అభివృద్ధి గురించి మాట్లాడటానికి బదులుగా.. ప్రతిపక్ష నేతలు దేశాన్ని, బిహార్‌ను అవమానిస్తున్నారంటూ ప్రధాని మోదీ పదేపదే ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. కాబట్టి.. దీని కోసం నూతనంగా ‘అవమానాల శాఖ’ను ఏర్పాటు చేయాలి” అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

## ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ.. 18 మంది మృతి

**-మొదటి పేజీ తరువాయి:** గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది.

## పత్తి రైతులను తేమ పేరిట మోసం చేస్తున్నారు

**-మొదటి పేజీ తరువాయి:** కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

## చేవెళ్ల ప్రమాదం.. రాజకీయ నాయకులకు నిరసన సెగ

**-మొదటి పేజీ తరువాయి:** అయితే.. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యపై స్థానికులు రాళ్లు విసిరే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే డౌన్.. డౌన్.. అంటూ నినాదాలు చేశారు. దీంతో ఎమ్మెల్యే తన కారు ఎక్కి సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 19 మంది మృతి చెందినట్లు అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ అధికారకంగా వెల్లడించారు. మృతుల్లో పది మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొంది. పోస్టుమార్టం పూర్తయ్యాక ఒక్కో మృతదేహానికి ఒక్కో అధికారిని కేటాయించి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అధికారులు వెల్లడించారు.

## కాల్పుల విరమణపై మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం

**-మొదటి పేజీ తరువాయి:** లేఖలో ముఖ్యాంశాలు:

-కాల్పుల విరమణను మరో 6 నెలల పాటు కొనసాగిస్తున్నామని.. గత ఏప్రిల్, మే, జూన్ నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా -స్పందించింది.

ఈ క్రమంలో గత మే నెలలో తాము 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించాం.

-ఈ 6 నెలల కాలంలో అనుకున్న పద్ధతులను మా వైపు నుంచి అమలు జరిపి శాంతియుత వాతావరణం కొనసాగేలాగా వ్యవహరించాం.

ఇదే శాంతియుత వాతావరణం కొనసాగాలని తెలంగాణ సమాజం కోరుకుంటోంది.

-కావున ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నాం.

-గతంలో కొనసాగిన విధంగానే మా వైపు నుంచి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషిచేస్తాం.

-ప్రభుత్వం వైపు నుంచి కూడా గతంలో వ్యవహరించిన విధంగానే ఉండాలని కోరుతున్నాం.

-కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న శాంతియుత వాతావరణాన్ని భంగం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

-ఇటువంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు, అన్ని సామాజిక వర్గాలు, సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరుతున్నట్లు మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదల అయ్యింది.

## ఆఫ్ఘనిస్థాన్‌లో 6.3 తీవ్రతతో భారీ భూకంపం

**-మొదటి పేజీ తరువాయి:** ఈ భూకంపం వల్ల గణనీయమైన ప్రాణనష్టం జరగడంతో పాటు విపత్తు తీవ్రత కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని యూఎస్‌జీఎస్ హెచ్చరించింది. యూఎస్‌జీఎస్ వివరాల ప్రకారం, మజార్-ఎ-షరీఫ్ నగరానికి సమీపంలో భూమికి 28 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. సుమారు 5.23 లక్షల జనాభా ఉన్న ఈ ప్రాంతంలో భూకంపం సంభవించడంతో యూఎస్‌జీఎస్ తన పేజర్ వ్యవస్థలో 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. దీని ప్రకారం.. ప్రాణ, ఆస్తినష్టం తీవ్ర స్థాయిలో ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూకంపం వల్ల జరిగిన నష్టం, మృతుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ఆఫ్ఘనిస్థాన్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. అయితే, క్షేత్రస్థాయిలో నష్టం ఏ మేరకు జరిగిందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. మరోవైపు కూలిపోయిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపడుతున్న వీడియోలు, చిత్రాలు 'ఎక్స్' (ట్విట్టర్) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ ఫుటేజీని స్వతంత్రంగా ధ్రువీకరించలేదని రాయిటర్స్ తెలిపింది.

## తెలంగాణ వాసులకు బిగ్ అలర్ట్.. మళ్లీ భారీ వర్షాలు!

**-మొదటి పేజీ తరువాయి:** వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం విదర్భ, ఆ పరిసర ప్రాంతంలో కొనసాగిన ఉపరితల ఆవర్తన ద్రోణి సోమవారం నాటికి బలహీనపడింది. ఈ కారణంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే ఇప్పటికే భాగ్యనగరంతో సహా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం సమయంలో హైదరాబాద్ లో అకస్మాత్తుగా వర్షం కురిసింది. దీంతో వాహనదారులు ట్రాఫిక్ లో ఇబ్బందులు పడ్డారు. మంగళ, బుధ వారాల్లో కూడా రాష్ట్రం లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే మరికొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు, 30 నుంచి 40 కి.మీ. వేగం కలిగిన ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాన్ కారణంగా పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా పంట పొలాలు నీట మునిగి.. రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఇలాంటి నష్టం మరోసారి జరగకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. పంట పొలాల వద్ద కల్లాల్లో ధాన్యం ఉంటే వాటిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప.. బయటకు, పొలాలకు వెళ్లొద్దని సూచిస్తున్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారు..

**-మొదటి పేజీ తరువాయి:** ఈ సందర్భంగా మన్నెవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

**ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదు..**

గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరు..**

30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి.

**తెలంగాణకు రికార్డు..**

ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా..**

తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సీఎం రేవంత్ ఆదేశాలు..

**-మొదటి పేజీ తరువాయి:** చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్? రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్?కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ఈ ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## చేవెళ్ల ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన

**-మొదటి పేజీ తరువాయి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు మృతి చెందారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు వెల్లడించారు. క్షతగాత్రులకు రూ.2లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో రాజకీయాలు మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించామని చెప్పారు. చేవెళ్లలోనే అన్ని మృతదేహాలకు పోస్ట్‌మార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు

**-మొదటి పేజీ తరువాయి:** ఈరోజు జరిగిన చేవెళ్ల ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. చేవెళ్ల ఘటనలో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతున్నాయో అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. వాహనాల స్పీడ్ లాక్ బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలని ఆదేశించారు. ఈ విషయంలో రవాణా శాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా ఉండాలని ఆజ్ఞాపించారు. చేవెళ్ల, తదితర ఘటనలు జరిగినప్పుడు అధికారులు తనిఖీలు చేయడమే కాదని నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. రవాణా శాఖపై ఉన్న గౌరవాన్ని ప్రజల్లో, ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. అధికారులు అందరూ జాగ్రత్తగా పని చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రవాణా శాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను అదుపు చేయొచ్చని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు వేధింపులు లేకుండా రవాణా శాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఆదేశించారు. రవాణా శాఖలో కొత్తగా వచ్చిన ఉద్యోగులతో సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్లు కప్పుకొని తీసుకెళ్లాలని ఆదేశించారు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ధ్యానం తరలింపునకు ఉపయోగించే వాహనాలపై వేధింపులకి గురిచేయొద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కమర్షియల్ వాహనాలు, ప్రయాణికులను తరలించే వాహనాలు, మైన్స్ మినరల్స్ తరలించే వాహనాలు, నిబంధనలు పాటించని వాహనాలకి భారీ పెనాల్టీతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఆజ్ఞాపించారు. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సుల్లో కార్గో సరుకులు తరలించిన కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్లు, లారీలు వాటి ఫిట్‌నెస్, పర్మిట్‌లపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని హుకుం జారీ చేశారు. వచ్చే రోడ్డు సేఫ్టీ మంత్ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని.. దాని కన్నా ముందు ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.

# చేవెళ్ల ఘటన.. సంతాపం ప్రకటించిన కేసీఆర్, కేటీఆర్, కవిత

**-మొదటి పేజీ తరువాయి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# వీధి కుక్కల ముప్పుపై 7న ఆదేశాలు: సుప్రీం

**-మొదటి పేజీ తరువాయి:** ప్రభుత్వ, ప్రభుత్వరంగ , ప్రభుత్వేతర సంస్థల పరిసరాల్లో వీధి కుక్కలకు ఆహారం అందించడం వల్ల వచ్చే ముప్పును నివారించేందుకు ఈనెల 7న ఆదేశాలు జారీ చేస్తామని సుప్రీం కోర్టు సోమవారం వెల్లడించింది. జస్టిస్‌లు విక్రమ్‌నాథ్,సందీప్ మెహతా, ఎన్‌వి అంజారియా తదితరులతో కూడిన ధర్మాసనం ఈమేరకు విచారణ చేపట్టింది. ఈ వీధికుక్కలకు ఉద్యోగులు ఆహారం ఇస్తూ పోషిస్తున్నారని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు కోర్టుకు హాజరయ్యారని, వీరు తమ రాష్ట్రాల తరఫున అఫిడవిట్లు దాఖలు చేశారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనానికి వెల్లడించారు. వ్యక్తిగతంగా ప్రధాన కార్యదర్శులు కోర్టుకు హాజరు కావలసిన అవసరం లేదని, కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించకపోతేనే హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ప్రధాన కార్యదర్శుల హాజరు, అఫిడవిట్ల సమర్పణ ఎలా ఉన్నా వ్యవస్థాపరమైన ముప్పుపై తాము కొన్ని ఆదేశాలు ఇస్తామని జస్టిస్ విక్రమ్ నాథ్ వెల్లడించారు. ఆదేశాలు జారీ చేసే ముందు వాటిని తమకు వినిపించే అవకాశం కల్పించాలని ఒక న్యాయవాది చేసిన అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. వ్యవస్థాపరమైన అంశాల్లో ఎలాంటి వాదనలు తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఈ కేసులో జంతు సంక్షేమ బోర్టును కూడా ప్రతివాదిగా కోర్టు చేర్చింది.

# బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 3 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం బీరంగూడలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం కార్తీక మాసం రెండో సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునుంచే భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చార్మినార్ ఏసీపీ కృష్ణారావు, అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సంగీత, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కుమారుడు విక్రమ్, మున్సిపల్



మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కుమారుడు రుష్యంత్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు, నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారికి కుంకుమార్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ "కార్తీక మాసాన్ని పురస్కరించుకుని బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తుల రద్దీ మునుపెన్నడూ లేనంతగా ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశాం. శ్రీశైలంగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రాన్ని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేయాలని సంకల్పించాం" అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద, సంగమేశ్వర్, రవి పంతులు వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, సభ్యులు మహిపాల్ రెడ్డి, చంద్రశేఖర్‌లను ఘనంగా సన్మానించారు.

# బీరంగూడ గుట్టపై అయ్యప్ప స్వామి దేవాలయ భూమి పూజ

**-కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం ప్రారంభం**

**-పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరువు నియోజకవర్గం నవంబర్ 3 తెలంగాణ పత్రిక**

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్టపై అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ ఆలయ నిర్మాణానికి కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయం నిర్ధారించారు. వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం పెంపొందించడంలో కొత్త దేవాలయాల నిర్మాణం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సంపూర్ణ



సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 200కి పైగా దేవాలయాలు సొంత నిధులతో నిర్మించామని పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులు ఆలయ నిర్మాణానికి విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ కౌన్సిలర్ అయ్యప్ప భక్తుడు కొల్లూరు మల్లేష్ మాట్లాడుతూ ఏడాది వ్యవధిలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తుల సేవలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి



సహకరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, సీఐ నరేష్, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్చెరు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే మా లక్ష్యం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి దేశంలో ఏడవ స్థానంలో నిలవడం గర్వకారణం**

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 3 తెలంగాణ పత్రిక**

ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరొందిన పటాన్చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన వైద్య సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, రోగులకు కార్పొరేట్ స్థాయి సేవలు అందిస్తున్నామని చెప్పారు. సోమవారం ఆసుపత్రిలో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలను పరిశీలించి, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

**వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలి**

ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అత్యధికంగా నిరుపేద ప్రజలే వస్తారని, వైద్యులు సేవా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఆస్పత్రి సిబ్బంది కృషి వల్లే కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ నిర్వహించిన జాతీయ సర్వేలో



పటాన్చెరు ఆసుపత్రి దేశంలో ఏడవ స్థానంలో నిలిచిందని గర్వంగా వెల్లడించారు.

**ప్రసూతి సేవలు - రోగులకు సమగ్ర వైద్యం**

ప్రతి సంవత్సరం 1500 పైగా ప్రసూతి ఆపరేషన్లు, 2 లక్షల పైగా ఔట్ పేషెంట్ సేవలు, 24 గంటల వైద్య సదుపాయం, ఆధునిక ల్యాబ్ టెస్టులు అందుబాటులో ఉండటం గర్వకారణమన్నారు.

**సమస్యల పరిష్కారానికి చర్యలు**

సూపరింటెంట్ చంద్రశేఖర్ సూచించిన సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, మరమ్మత్తుల్లో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్లను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. డయాలసిస్ యూనిట్ ద్వారా ప్రతి నెలా 33 మంది రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య



సిబ్బందిని నియమించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని చెప్పారు.

**రిఫరల్‌లపై హెచ్చరిక**

"సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు సమర్థవంతంగా పనిచేయాలి," అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించారు. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెంట్ చంద్రశేఖర్, ఆర్ఎంవో ప్రవీణ్, సలహా సంఘ సభ్యులు రాములు గౌడ్, కంకర సీనయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య, వైద్యులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి

**-బంద్ కు టీజీవీపీ సంపూర్ణ మద్దతు**

**-ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ డిమాండ్**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 03 :-**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ . స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని ఆదివారం ఆదిలాబాద్ లో ఓ ప్రకటనలో టీజీవిపి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు



కొట్టూరి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు సోమవారం నుండి ప్రైవేటు డిగ్రీ.పీజీ. బి ఈ డీ. ఇంజనీరింగ్ కళాశాలలు చేస్తున్న నిరవధిక బంద్ టీజీవీపి సంపూర్ణ మద్దతు తెలిపింది రాష్ట్రంలో ప్రభుత్వం ఫీజుల విడుదల పై నిర్లక్ష్యం ఫీజు రియంబర్స్మెంట్ పథకం ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు ఈ విషయంపై ఆదివారం టీజీవిపి ఓ ప్రకటనలో విడుదల చేసింది.

# వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేత

**భిక్నూర్, నవంబర్ 3 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం కేంద్రంలో శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రం దేవాలయంకు, కార్తీక మాసంలో, మండలంలోని వివిధ గ్రామాల, మండల కేంద్రంతో పాటు, వివిధ జిల్లాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున వస్తుంటారు, మరియు పక్కన ఉన్నటువంటి పలు గ్రామాలు గురజాకుంట, రాగట్లపల్లి, లక్ష్మాపూర్, దంతపల్లి గ్రామాల ప్రజలు ఈ బీటీ రోడ్డు నుండి నిత్యం ప్రయాణం చేస్తుంటారు, మార్గ మధ్యలో రేణుకా దేవి,



పెద్దమ్మ దేవాలయాల దగ్గర బ్రిడ్జి వద్ద వీధి దీపాలు వెలగడం లేదు ఆ ప్రాంతము చీకటిమయంగా ఉండడం వలన భక్తులకు, వివిధ గ్రామాలకు వెళ్లే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి, కావున వంతెన వద్ద దీపాలు ఏర్పాటు, మరమ్మత్తులు చేయాలని, మండల టీజీవిపి అధ్యక్షులు , దేవుని భరత్ రాజ్, కార్యకర్తలు, విజయ్, కైఫ్, రంజిత్ ,దేవేందర్ కలిసి, భిక్నూర్ గ్రామ పంచాయతీ కార్యనిర్వణ అధికారి మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు.

# జూబ్లీహిల్స్ లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి విజయం ఖాయం : పులిగోల్ల




**కూకట్‌పల్లి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా సోమవారం పోలింగ్ బూత్ నెంబర్ 329 లోని పలు ప్రాంతాల్లో బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రటరీ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ పార్టీ కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బోరబండ డివిజన్ నాయకులతో కలిసి ఆయన బస్తీలోని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు ఇస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడు లంకల దీపక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తేనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బాగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, పారదర్శక పాలన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేది కేవలం భారతీయ జనతా పార్టే అని, ప్రజలు ఈసారి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి దోహదపడాలన్నారు. ప్రతి ఓటు దేశభక్తికి చిహ్నమని, ప్రజలు ధర్మబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం, బోరబండ డివిజన్ కు చెందిన పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాసరి తేజేష్ కుటుంబసభ్యుల్ని పరామర్శించిన...

**-ఇచ్చోడ మాల సంఘం మాజీ అధ్యక్షులు సంతపూర్ రాజేశ్వర్...!!**



**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 03 :-**

ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ మండల కేంద్రానికి చెందిన దాసరి అడెల్లు పోలీస్ డిపార్మెంట్ కుమారుడైన దాసరి తేజేష్ వయస్సు 18 సంవత్సరాలు మూడు రోజుల క్రితం ఆకస్మిక మరణం చెందడం జరిగింది. సోమవారం రోజునా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ అధ్యక్షులు అల్లూరి భూమన్న , అర్ష రమేష్ ,సూర్య వరప్రసాద్ , నారాయణ , రాహుల్ , క్రాంతి కుమార్ , గుకుంటి ఆనంద్ , మరియు జైనథ్ గ్రామస్తులు లక్కం సత్యనారాయణ , గొడుగుల సత్యనారాయణ , దాని పెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర సలహాదారుడు (కేబినెట్ హోదా), అన్నిరకాల సంక్షేమ, అభివృద్ధి

**తెలంగాణ పత్రిక బోధన్. నవంబర్.3.**



పథకాల అమలుపై సమీక్షించే అధికారం మరియు కేబినెట్ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వాని తుడిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంద ర్భంగా ఈ రోజు హైదరా బాద్ లో వారి స్వగృహం కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బోధన్ ఎమ్మెల్యే బోధన్ సుదర్శన్ రెడ్డి ని కలవడానికి బోధన్ పట్టణం నుండి మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మజ శరత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్ ఏక చక్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన హరి కంత చారి వీరందరూ ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలియజేశారు.

# శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేంద్ర పర్యవేక్షణలో ఘనంగా కార్తీకమాస పూజలు

**కూకట్‌పల్లి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)**



కూకట్‌పల్లి సమీపంలోని ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాల, పాఠశాలలో కార్తీకమాసం చిలుకురు ద్వాదశి సందర్భంగా దశాబ్దాలుగా చేస్తున్న రుద్రాభిషేకము, సుదర్శన హోమము, తులసీ దామోదర కళ్యాణము, సత్యనారాయణ స్వామి వ్రతము తదితర పూజా కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాబోతు సురేంద్ర పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. నాయకులు జంపన ప్రతాప్, సీనియర్ జర్నలిస్టులు మాలోతు మహేందర్ నాయక్, దివ్య, కోహిర్ నాగరాజు యాదవ్ దంపతులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాబోతు సురేంద్ర మాట్లాడుతూ, ప్రపంచ శాంతికి, లోక కళ్యాణానికై భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా పూజలు జరిపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, భక్తులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి చోరీ

గంగాధర, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):



గంగాధర మండలం కోట్లనర్సింహులపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి దొంగతనం కలకలం రేపింది. స్థానికురాలు వేముజాల సత్తమ్మ ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డాడు. dపోలీసుల సమాచారం ప్రకారం ు రాత్రి సమయంలో ఓ వ్యక్తి సత్తమ్మ ఇంటి ముందు వచ్చి "అమ్మా, తలుపు తెరువు" అని పలికారట. వృద్ధురాలు భయంతో తలుపు తీయకపోవడంతో ఆ వ్యక్తి బలంగా తలుపు కొట్టడంతో తలుపు గడిదెబ్బతిని తెరుచుకున్నది. అనంతరం ముఖానికి మాస్క్ ధరించి లోపలికి ప్రవేశించిన దొంగ, బాధితురాలి మెడలో ఉన్న సుమారు రెండున్నర తులాల బరువైన బంగారు పుస్తెల తాడు మరియు పుస్తెలను కత్తిరించి ఎత్తుకెళ్లాడు. తర్వాత తలుపు బయట నుంచి గడియ పెట్టి అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలు గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పిర్యాదు మేరకు , ఎస్.ఐ. వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు



సంగారెడ్డి నవంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి ,పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డి.ఆర్.ఓ పద్మజ రాణి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు
-ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశం.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 3

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## భారత మహిళ క్రికెట్ జట్టుకు తొలి వన్డే ప్రపంచ కప్ విజయం

- మాజీ ఎంపీ నామ అభినందనలు

(తెలంగాణ పత్రిక నవంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



హైదరాబాద్/ఖమ్మం : భారత మహిళ క్రికెట్ జట్టు వన్డే ప్రపంచ కప్ తొలి సారిగా గెలిచి భారత క్రీడా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత మహిళ క్రికెట్ జట్టుకు నామ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మహిళలు క్రీడా రంగంలో చూపుతున్న ప్రతిభ దేశానికి గర్వకారణమని, ఈ విజయం భారత మహిళా శక్తి స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిందని ఆయన తెలిపారు. ప్రపంచ కప్ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్ ల్లో ఓడిన మహిళా జట్టు ధైర్యంగా చివరి దాకా పోరాడారని కొనియాడారు. సెమీస్ లో ఆస్ట్రేలియా పైన రికార్డు రన్స్ ఛేదన చేసి వారిని ఓడించటంతో పాటు, ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా పై జట్టులోని ప్రతీ ఒక్కరు సమిష్టిగా రాణించి ఘన విజయం సాధించినందుకు దేశ ప్రజలంతా గర్వపడుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే అంతర్జాతీయ వేదికపై భారత్ జెండాను ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ, కోచ్, మేనేజ్‌మెంట్, సపోర్ట్ స్టాఫ్ అందరికీ కూడా ఆయన అభినందనలు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి

-ఇచ్చోడ ఇంచార్జ్ తాసిల్దార్ జాదవ్ రమేష్ కి వినతిపత్రం అందజేసిన
-జిల్లా అధ్యక్షులు అన్నెల లక్ష్మణ్
-బీసీ జేఏసీ ఇచ్చోడ మండల అధ్యక్షులు నరాల రమణయ్య
-ప్రధాన కార్యదర్శి పిల్లి నరేష్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 03 :-



బీసీలకు 42% విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బిల్లుల తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి అని అలాగే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి విజ్ఞప్తి మేము 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి తరపున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నాం రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ 3 అలాగే నాలుగు ద్వారా మార్చి 2025లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందున తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి నైన్త్ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలి ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి 42% రిజర్వేషన్ సాధన సమితి జిల్లా అధ్యక్షులు అన్నెల లక్ష్మణ్ బీసీ జేఏసీ ఇచ్చోడ మండల అధ్యక్షులు నరాల రమణయ్య ప్రధాన కార్యదర్శి పిల్లి నరేష్ అరుగుల గణేష్ బిజెపి పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షులు తెహారే రమేష్ జేఏసీ ఇచ్చోడ కోశాధికారి కాటోజు వేణుగోపాల్ శ్రీనివాసు యాదవ్ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పొనకంటి శేఖర్ మచ్చ పోశెట్టి అన్నేల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో

భిక్నూర్, నవంబర్ 03 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండల కేంద్రంలో మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఇటీవల జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భిక్కనూర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యుండి దేశ సైనికులను మరియు దేశాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని ఈరోజు భారతదేశంలో దేశ సైనికులు ప్రాణాలను తెగించి దేశ ప్రజల కోసం సరిహద్దులలో విధులు నిర్వహిస్తున్నటువంటి సైనికుల పట్ల ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యుండి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్, పొన్నాల రంజిత్, మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, నర్సింలు జిల్లా నాయకులు యాదగిరి గౌడ్ రవీందర్ రెడ్డి గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

-పంటను కేవలం ప్రభుత్వానికి విక్రయించండి...
-దళారిల చేతిలో మోసపోవద్దని.. బోథ్ వ్యవసాయ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఇచ్చోడ వ్యవసాయ కమిటీ చైర్మన్ కొమురం సత్యవతి కోటేష్ అన్నారు..

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 03 :-





ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ నేరడి గొండ, బోథ్ మండల కేంద్రాలలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో సోయాబీన్ కొనుగోలను సోమవారం రోజున ఆయా వ్యవసాయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోపాటు బోథ్ వ్యవసాయ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఇచ్చోడ వ్యవసాయ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేష్ అలాగే మండల రైతులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మద్దతు ధర కోసం నాణ్యమైన పత్తి తీసుకురావాలి



-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా :- ప్రతినిధి నవంబర్ 3 తెలంగాణ పత్రిక

రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) ద్వారా క్వింటాలుకు రూ.8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 1,41,455 ఎకరాల్లో పత్తి సాగు, 11,08,646 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే అమ్మాలని సూచించారు. పంటను బాగా ఆరబెట్టుకొని తెస్తే ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. తేమశాతం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అధికారులు సహకరిస్తారని భరోసా ఇచ్చారు. జిల్లాలో 17 జిన్నింగ్ మిల్స్, 17 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం పెరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. తేమశాతం విషయంలో అధికారులు సడలింపు ఇవ్వాలని ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పత్తిని వీలైనంతగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. పత్తి రైతులందరికీ మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో కలెక్టర్, శాసనసభ్యులు సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించారు. ప్రతి గింజ సోయా పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. దశలవారీగా టోకెన్లు జారీ చేసి పంటలన్నింటినీ కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూక్ అహ్మద్ సిద్ధిఖీ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్ లను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి

- ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

జహీరాబాద్ నియోజకవర్గం, తెలంగాణ పత్రిక ప్రతినిధి నవంబర్ 03:




జహీరాబాద్ మండలంలో జరిగిన ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థిని సంఘ సంగారెడ్డి జిల్లా కార్యవర్గం(PDSU) యొక్క అధ్యక్షతనలో జరిగిన ర్యాలీలో కార్యవర్గం యొక్క అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించాల్సిన స్కాలర్ షిప్ లను వెంటనే చెల్లించాలని కోరుకుంటూ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యార్థులను పట్టించుకోలేక పోతున్నారు అని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి గత రెండు సంవత్సరాలు గడిచిన కూడా ఎక్కడి పనులు అక్కడే ఆపేయడం, విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ షిప్ లను చెల్లించక పోవడం లాంటి ధోరణిలో ప్రభుత్వం పని చేస్తుందని (పి.డి.ఎస్.యు) సంఘాలు అన్నారు. బకాయిలో వున్నా స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ కోరుతూ, సీఎం డౌన్ డౌన్ అనే నినాదాలతో పట్టణ లో ర్యాలీ, రాస్తా రోకోలు నిర్వయించడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలి...

**-భవన కార్మిక సంఘం అధ్యక్షుడు భోజరాజు శ్రీనివాసులు...**
**-ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పు సురేష్ ...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)నవంబర్ 03



కల్వకుర్తి మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ, బీసీ సంఘాల మద్దతుతో కల్వకుర్తి డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన బీసీ సంఘాల నాయకులు, కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పు సురేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన 42% బీసీ రిజర్వేషన్స్ అమలు గురించి వెంటనే ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదం పొందేలా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ శీతాకాల సమావేశంలో 9 వ షెడ్యూల్లో చేర్పించి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు దైవ శాసనమైన పార్లమెంట్లోనే చట్టం చేసి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజలకు బహుమానంగా ఇవ్వాలని ,బీసీలకు 42% చట్టసభల్లో స్థానిక సంస్థల్లో ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా రిజర్వేషన్లు కేటాయించి బీసీలను వెనుకబడిన ఉన్నటువంటి వర్గాలన్నిటిని బీసీ క్లాసిఫికేషన్ ద్వారా సమన్యాయం జరుగుతుందని బడ్జెట్లో కూడా వారి కేటాయించిన బడ్జెట్ పూర్తిగా విడుదల చేసి వారిని ఆర్థికంగా బలపరచాలని ఈ ప్రక్రియను వేగవంతం చేయకుంటే ధర్నాలు రాస్తారోకాలు నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం అధ్యక్షుడు భోజరాజు శ్రీనివాసులు, రాజు,రవి,కార్తీక్ అంజి, మల్లేష్ ,నిశాంత్ మండల అధ్యక్షుడు తదితరులు ఉన్నారు.

# బెల్తారోడా అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధినవంబర్ 3 తెలంగాణ పత్రిక





తానూరు మండలం బేల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బేల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పై అవగాహన సదస్సు

**- నిర్వహించిన ఉద్యాన శాఖ మరియు కే ఎన్ బయో సైన్సెస్**
**- హాజరైన ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలు మరియు రైతులు**

మంగపేట,నవంబర్ 03(తెలంగాణ పత్రిక):



ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్దేశంతో మంగపేట మండలంలోని నాలుగు సెక్టార్ల రైతు వేదికలలో ఉద్యాన శాఖ మరియు కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు, ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పామ్ ఆయిల్ మొక్క సాగు విధానం, నీటి మరియు ఫర్టిలైజర్ యాజమాన్యం, చీడపీడలు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ తదితర వివరాలగూర్చి ఉద్యాన శాఖ అధికారి లావణ్య, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు క్లుప్తంగా వివరించారు.మరిన్ని వివరాలతోకూడిన కరపత్రాలను పంపిణిచేశారు లావణ్య మాట్లాడుతూ ప్రతీ ధాన్యం కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ తప్పనిసరిగా 20ఎకరాలు చేపించాలని అందుకు సంబంధించిన రైతు పొలం పట్టా, వన్ బీ, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, పాస్ ఫోటో (డాక్యుమెంట్స్) డిడి అమౌంట్ ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి అందజేయాలని చూచించారు మంగపేట రైతువేదికలో ఫీల్డ్ ఆఫీసర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులతోపాటు మిగతా వారికి సైతం అవగాహన కల్పించి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు ఆ పొలానికి నీరు, రోడ్డు, పట్టా తప్పనిసరిగా ఉండేలా చుడాలన్నారు మండలంలోని మంగపేట, తిమ్మంపేట, రాజుపేట, కత్తిగూడెం రైతువేదికలలో అవగాహన సదస్సుకి సంబంధిత క్లస్టర్ ఏఈఓ లు మరియు ఎఫ్పిఓ,జిసిసి,ఐకెపి,మ్యాక్స్,పిఎసిఎస్ సెంటర్ ఇన్చార్జి లతోపాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాతా శిశు హాస్పిటల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 3:



జగిత్యాల జిల్లా కేంద్రంలో మాత శిశు హాస్పిటల్ ను, ఆక్సిజన్ ప్లాంట్ ను సందర్శించి అందుబాటు లో ఉన్న పడకలు,ఆక్సీజన్, డ్రగ్స్,స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి సంబంధిత వివరాలు తెలుసుకొని వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఆసుపత్రిలో మందులు పూర్తి వివరాలు,కొత్త ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగింది అని ఆక్సిజన్ ఉపయోగించడం డ్రగ్స్ విషయం లో కొంత నిధులు అవసరం ఎమ్మెల్యే దృష్టికి రాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడడం జరిగింది స్పందించిన మంత్రి విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు.హాస్పిటల్ స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి ఆసుపత్రిని తనిఖీ చేయటం జరిగింది. మాతా శిశు ఆసుపత్రిలో చుట్టూ పక్కన 4 జిల్లాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుంది అని ఆసుపత్రిని విస్తరించే విధంగా 200 కోట్ల తో 230 పడకల ఆసుపత్రి రావడం జరిగింది అని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయిందని అధికారులు తెలిపారని ఎమ్మెల్యే అన్నారు.క్రిటికల్ కేర్ యూనిట్ కూడా పూర్తి అయింది అని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సునీల్, సూపరిండెంట్ కృష్ణమూర్తి, ఆర్ఎంఓ లు డా.సుమన్, మోహన్ రావు,డా.గీతిక,డా.నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం లో ఆదివారం రాత్రి జరిగిన పలు వివాహ వేడుకల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కొత్తగూడెంలో ప్రముఖ వ్యాపారస్తులు,పల్లపోతు శ్రీనివాస్(వాసు)కుమార్తె, వివాహ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆంధ్రజ్యోతి విలేఖరి వెంకటేశ్వర హిల్స్ నివాసి,పోటు పుల్లారావు,దుర్గాదేవి,దంపతుల పుత్రిక,జోష్ణ,వంశీకృష్ణ, ల వివాహం సందర్భంగా,కొత్వాల, పాల్గొని వధూవరులను,ఆశీర్వదించారు.పాత పాల్వంచ నివాసి,సోములపల్లి నాగేంద్రం,పార్వతీ, ల కుమార్తె,మానస,సతీష్ కుమార్,ల వివాహ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ పట్టణంలోని రాహుల్ గాంధీ నగర్ నివాసి,మద్దినేని రమణారావు(లేటు), కుమారుని వివాహ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఆళ్ల మురళి,ఊకంటి గోపాలరావు, చీకటి కార్తీక్,కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి,మాలోత్ కోటి నాయక్,సందు ప్రభాకర్, సాంబయ్య,లక్ష్మణ్,జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా కొనసాగిన R&B రోడ్డు పనులు




మొగుడంపల్లి మండల ప్రతినిధితెలంగాణ పత్రిక నవంబర్ 09,

జహీరాబాద్ నియోజకవర్గం లోని మన్నాపూర్ గ్రామ వై జంక్షన్ నుండి ఇప్పేపల్లి గ్రామం మీదుగా భావనమ్మ పల్లె నుండి చిరాగ్ పల్లి గ్రామం వరకు ఆర్-బీ రోడ్డుగా ప్రభుత్వం గుర్తించి గత 10సంవత్సరాల కిందట రోడ్డు పనులు ప్రారంభించాలని టెండార్లను పిలవగా దానిని నామమాత్రంగా భూ సర్వేలను చేసి వదిలేయడం జరిగింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దానిని ఎంతో శ్రద్ధతో మండలం లోని కాంగ్రెస్ నాయకుల చొరవతో మళ్ళీ పనులను కొనసాగించారు. ఈ రోడ్డు ని ముంబై హైవే కి కలపడం వలన ఎంతో సంతోషం అని గ్రామంలోని ప్రజలు తెలిపారు.రాబోయే రోజుల్లో ఈ రోడ్డు యొక్క రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్-బీ రోడ్డుగా గుర్తించి సుమారు 14కోట్ల నుండి 20కోట్ల పై చిలుకు అంచనతో సుమారు 9km పొడవు రోడ్డు మరియు కల్వర్టులు,వంతెనలు అన్నిటిని కలిపి ఉందని అధికారులు తెలిపారు.

## ఐ.కె.పి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



సారంగాపూర్: 03నవంబర్(తెలంగాణ పత్రిక)

సారంగాపూర్ మండలం లోని పెంబట్ల గ్రామం లో ఐ.కె.పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రైతులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహారికి నోచుకోని జిల్లా పరిషత్ పాఠశాల

**-రక్షణగా పచ్చని టార్పిలిన్**



ముధోల్:03నవంబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని జిల్లా పరిషత్ బాలికల తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాలకు మూడు సంవత్సరాలుగా ప్రహరీ గోడను నోచుకోకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు ఇప్పటివరకు లేవు. పాఠశాలకు రక్షణగా కర్రలతో పచ్చని టార్పిలిన్ ను ఏర్పాటు చేసి విద్యను కొనసాగిస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఖాళీ స్థలంలో పశువులు, పందులు సంచరిస్తున్నాయి. హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోతోంది. విద్యార్థినులు బయట ఆడుకోవడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది. పాఠశాలకు ప్రహరి గోడను నిర్మించాలని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పాఠశాలకు ప్రహరీ గోడ ను నిర్మించాలని స్థానికులు,పోషకులు కోరుతున్నారు.

## అభిమానికి బైక్ అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, నవంబర్, 03, తెలంగాణ పత్రిక.



తన అభిమాన నాయకుడు ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యే గా గెలువాలని వేములవాడ పట్టణం నాంపల్లి కి చెందిన కదురు బాలయ్య గత ఎన్నికల్లో తను నిత్యం అమ్మే కూరగాయల బండిని తన ప్రచార సాధనంగా చేసుకొని మైక్ లో జననేత ఆది శ్రీనివాస గెలిపించండి అంటూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ప్రజా ఆశీర్వాదంతో ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రభుత్వ విప్ గా నియామకం కబడి నిత్యం ప్రజల మధ్య ఉంటున్న విషయం తెలిసిందే..గతంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాంపల్లి సాల రామన్నపల్లి లో కదూరు బాలయ్య ఇంటికి వెళ్లి వారి దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు.. తన ఎన్నికల్లో మైక్ ద్వారా ప్రచారం చేసి గెలుపులో భాగస్వామ్యం కావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు...అ సమయంలో తన బైక్ పాడైపోయిన విషయం ప్రభుత్వ విప్ కు తెలుపుగా వెంటనే కదురు బాలయ్యకు నూతన బైక్(ఎక్సెల్) ను ప్రభుత్వ విప్ కొనిచ్చి సోమవారం అందజేయడం జరిగింది.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



**గంగాధర నవంబర్ 3 (తెలంగాణ పత్రిక) :**
ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గంగాధర మండలం గట్టుబూత్కుర్ గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ జిస్స ప్రారంభించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. "మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరు. మహిళ శక్తి అత్యంత గొప్పది. మహిళ బాగుంటే ఆ కుటుంబం బాగుంటుంది. కష్టపడి, క్రమశిక్షణతో శిక్షణ తీసుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలి అని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్రవంతి, రూప, రమేష్, మౌనిక, సి.సి. శైలజ, సి.ఏ. సులోచన, వనిత, గౌడ్స్ సంగం అధ్యక్షుడు మల్యాపురం రాజేశం, బుర్ర లక్ష్మినారాయణ, సావనపెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 3**
వివరాల్లోకి వెళితే జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన దీపక్ కొంతకాలంగా నిజామాబాద్ లో అడ్డా కూలిగా పనిచేస్తున్నాడు. అతని తల్లి ఆరోగ్యం క్షీణించడంతో నిజామాబాద్ నుండి జగిత్యాలకి చికిత్స కోసం ఉచిత బస్సులో తీసుకువచ్చాడు. కానీ బస్టాండ్ నుండి ఆసుపత్రికి ఆటోలో వెళ్లడానికి జేబులో డబ్బులు లేకపోవడంతో తన తల్లిని భుజాల మీద ఎత్తుకొని తీసుకు వెళుతుండగా అటుగా వెళుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అతడిని చూసి చలించిపోయి తన వాహనంలో ఆసుపత్రికి పంపించి దారి ఖర్చులకు,ఆస్పత్రి చికిత్సకు సహాయం చేశారు.

## గిరిజన తండాలో నీటి సమస్యను తీర్చిన

**-తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త**



**శివంపేట/తెలంగాణ పత్రిక 03**
శివంపేట మండలంలోని సీతారాం తండాలో మంచినీటి సమస్య ఉందని తాండవాసులు చెప్పగానే వెంటనే స్పందించి నా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,అలాగే వారి సొంత నిధుల నుండి బోరు వేయించి నూతన బోరు మోటర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి కుమ్మరి శంకర్,చరివిరాల అశోక్ కుమార్,బాలేష్,సుమన్ గారి రవీందర్ గౌడ్,సీతారాం తాండ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ నాయక్, శ్రీనివాస్, చందర్, విజయ్, మహేందర్, అశోక్, మాలోత్ రాజు, మాజీ ఉపసర్పంచ్ కోలియా, ధంజా శ్రీను, కోలా పాండు, బదిలీ, అనిత, హెూలీ, లక్ష్మి, శాంత, సక్కుబాయి, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సింగరేణి సహకారంతో కొత్తగూడెం క్లబ్ లో ఈ నెల 11 నిర్వహించే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజుతో కలిసి దీనికి సంబందించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతు మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు జాబ్ మేళాకు హాజరు కావొచ్చన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్‌కు మద్దతు..

**- గడపగడపకు ప్రచారం చేసిన మద్ది చంద్రకాంత్ రెడ్డి**
**- నవీన్ యాదవ్ సతీమణి.**

**భిక్నూర్, నవంబర్ 3 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వేడి రోజు రోజుకీ పెరుగుతోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల,ఈ నేపథ్యంలో శ్రీ నగర్ కాలనీలో, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలనే ఉద్దేశ్యంతో కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మద్ది చంద్రకాంత్ రెడ్డితో పాటు ,నవీన్ యాదవ్ సతీమణి వర్షా



యాదవ్ పాల్గొన్నారు, ప్రజలతో మమేకమై, నవీన్ యాదవ్ అభ్యర్థిత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానికుల సమస్యలను విన్న ఈ ఇద్దరు నాయకులు ప్రజలను ఇంటింటికీ కలుసుకుని పార్టీ అభ్యర్థి విజయం కోసం ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ విభాగం అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, అంకం రాజు పాటిల్, సంతోష్ ,రజినీకాంత్ తదితరులు పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహవంతంగా నడిపించారు. పార్టీ సమాఖ్య నాయకులు స్థానిక అభిప్రాయాలు సేకరిస్తూ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి దిశగా ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. మద్దతుదారులు తమ బలంతో నవీన్ యాదవ్ విజయం సునాయాసమవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర రాజకీయ వర్గాలు కళ్లుపెట్టాయి.

# మణుగూరు తెలంగాణ భవన్ పై దాడి అప్రజాస్వామీకం

**-దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి**
**-అధికారాన్ని అడ్డం పెట్టుకుని దాడులు చేయడం సరికాదు**
**-కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు తెలంగాణ భవన్ పై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో



దాడులకు తెగబడటం సరికాదని హితవు పలికారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజాస్వామికంగా భౌతిక దాడులు చేస్తోందని తెలిపారు. నాడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యాలయంపై, అలాగే మాజీమంత్రి హరీష్ రావు కార్యాలయం పై ఇదేవిధంగా దాడులు చేశారని గుర్తు చేశారు. తమ సొంత ఇంటిని పార్టీ కార్యాలయంగా మార్చుకుని జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలను భౌతికంగా గాయపరిచి, పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పు పెట్టిన కాంగ్రెస్ గూండాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధ్వంసకర వాతావరణ సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి








**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ఏటూరునాగారం(ములుగు) నవంబర్3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గారు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 08, పెన్షన్ 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి

**-బిసి జేఏసీ చైర్మన్ చీర బిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**
మహబూబాబాద్ జిల్లా, బిసి రిజర్వేషన్ సాధనసమితి పిలుపు మేరకు గూడూరు బిసి జేఏసీ ఆధ్వర్యంలో, గూడూరు తహసీల్దార్ నిమ్మతోట నాగభవానికి, తహసీల్దార్ కార్యాలయం నందు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బిసి జేఏసీ చైర్మన్ చీర బిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు మాట్లాడుతూ.. బిసి లకు 42శాతం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని, నిబద్ధతతో కామరెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లు నెంబర్ 3, 4ద్వారా మార్చ్ 2025



లో విద్య, ఉద్యోగాలు, అలాగే స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అమోదించింది. ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత 7నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్ లో ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం సమావేశాలు ఏర్పాటుచేసి, కేంద్రంపై ఒత్తిడిపెంచి 9వ, షెడ్యూల్లో చేర్చి, అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొనే ఆదిశగా చర్యలు చేపట్టాలి. ఈ అంశంపై కేంద్రం పై ఒత్తిడితీసుకురావాలని విజ్ఞప్తిచేశారు. రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈబిల్లులను రాజ్యాంగంలోని 9వ, షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు ముక్తవరపు సత్యనారాయణ, గుర్రపు యాకంబ్రం, మేరెడ్డి సురేందర్, రాసమళ్ళ వెంకన్న, నూకల ఉపేందర్, నూకల సురేందర్, పొడిశెట్టి సురేష్, పానుగంటి వీరస్వామి గౌడ్, మేరుగు మల్లయ్య గౌడ్, గంధసిరి రవీందర్ గౌడ్ , మంగ చేరాలు, పగిడిపాల మల్లయ్య, భూసాని సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## -గ్రంథాలయ భవన నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి...

**-ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డి ఈ నరసింహ చారి**

**తెలంగాణ పత్రిక రేగోడు నవంబర్ 3:**
గ్రంథాలయ భావన నిర్మాణ పనులను నాణ్యత తో త్వరత్వరగా పూర్తి చేయాలని తెలంగాణ ఎడ్యుకేషన్ వెల్ఫర్ డిపార్ట్మెంట్ డి ఈ నరసింహ చారి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రేగోడు లో గ్రంథాలయ భవనం స్లాబ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను నాణ్యత తో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఆయన వెంట ఏఈ యాదగిరి ఉన్నారు.



# పేదల ఇళ్లు కూల్చి.. పెద్దల కోటలు కాపాడుతున్న హైడ్రా!

-బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 3:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్వే నంబర్ 307లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబ సభ్యుల పేర్లపై ఆక్రమించబడిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిపై బిఆర్ఎస్ పార్టీ నేతలు ఘాటుగా స్పందించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు గాజులరామారం సర్కిల్ పరిధి సర్వేనెంబర్ 307 స్థలాన్ని సందర్శించి హైడ్రా అధికారుల వ్యవహారంపై మండిపడ్డారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ "హైడ్రా పేదల ఇళ్లను కూల్చే ధైర్యం చూపుతుంది, పెద్దల అక్రమాలపై మాత్రం కనీస చర్య తీసుకోవడం లేదన్నారు. ఇది ప్రభుత్వ పరాభవానికి నాంది అని ఘాటుగా వ్యాఖ్యానించారు. "సర్వే నంబర్ 307లో పేదల 270 ఇళ్లను కూల్చిన హైడ్రా అధికారులు, గాంధీ కుటుంబం వేసిన బారికేడ్లను మాత్రం మళ్లీ



నిర్మించుకునేలా మౌనంగా చూస్తున్నారని అన్నారు. ఇది పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా?" అని ప్రశ్నించారు. "బిఆర్ఎస్ నుండి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన గాంధీకి 1100 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను నజరానాగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు కట్టివ్వాలి" అని డిమాండ్ చేశారు. "హైడ్రా అధికారులు పెద్దల పాలిట రక్షకులుగా... పేదల పాలిట భక్షకులుగా వ్యవహరిస్తున్నారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి మాయని మచ్చ." అన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి "పేదల ఆస్తులను తాకే, పెద్దల అక్రమాలను కాపాడే కాంగ్రెస్‌కి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, రాష్ట్ర నాయకులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, సునీత లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ల మీదున్న శ్రద్ధ, కర్షకుల పై లేదు

-తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి దావ వసంత సురేష్.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 3:

జగిత్యాల రురల్ మండలం తక్కళ్లపల్లి లో ఐకెపి కొనుగోలు కేంద్రంను సందర్శించిన జెడ్పి తొలి ఛైర్ పర్సన్ వసంత సురేష్.అరుగాలం శ్రమించి పండించిన పంట మొలకలు వచ్చిన కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోవడం విచారకరం. కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ,ప్రభుత్వం.రైతు సంక్షేమం కాంక్షిస్తామన్న కాంగ్రెస్ నేతలు,ప్రభుత్వ మాటలు నీటి మూటలయ్యాయి. రైతులకు సరిగా రుణమాఫీ చెయ్యలేదు, రైతు బంధు ఇవ్వలేదు.ఇస్తామన్న బోనస్ ను సైతం ఇప్పటికి రైతులకు అందించలేదు.అన్నం పెట్టిన రైతులే అధికారాన్ని కూలగొట్టే పరిస్థితి ఏర్పడింది.రైతు



గోసను ప్రభుత్వంకు అధికారులకు వివరించేందుకే కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన సందర్శిస్తున్నాం.నీళ్లు, కరెంట్ ఇచ్చి పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసిన నాయకుడు కేసీఆర్.కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చెయ్యాలి.కమిషన్ ల మీదున్న శ్రద్ధ, కర్షకుల పై లేదు.కేసీఆర్ ఆనవాళ్ళు చేరిపివెయ్యడం నీ తరం కాదు.ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం.వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామి ఒక్కటీ నెరవేర్చలేదు.420 హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది.ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదు.ప్రజల కడుపు నింపే రైతుల కడుపు కొట్టకుండా వాళ్ళకైనా అండగా నిలవాలని కోరుతున్నాము.జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నాం ప్రారంభించిన కొనుగోలు కేంద్రల్లో కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలి ప్రారంభం కానీ చోట ప్రారంభం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి నాయకులు లింగన్న, బద్దం రాజేశ్వర్ రెడ్డి, సాగర్, మల్లేష్, నల్లాల శంకర్, దాసరి నాగేష్,రాజాకొమురయ్య రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నిత్యవసర సన్న బియ్యం సంచుల పంపిణీ

-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని పొన్నం వెంకన్న గౌడ్ డీలర్ షాప్ నందు, నిత్యవసర బియ్యం సంచులను పంపిణీ చేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ



కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, డీలర్ పొన్నం వెంకన్న గౌడ్, మండల కార్యదర్శి సుర గంగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, మండల నాయకులు తంగళ్ళపల్లి సునీల్, బుర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎలమందల సమ్మయ్య, అంబరాజ్ సాంబయ్య, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్, మండల నాయకులు సూర మల్లయ్య, మట్టేవాడ శ్రీను, సూరా ఐలయ్య, సూర ఉప్పలయ్య, రాజేష్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.25 లక్షల శస్త్ర చికిత్స.. నిమ్స్ లో ఉచితం

-డీప్ బ్రెయిన్ స్టిములేషన్ తో వైద్యం...

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 03:

ఆ యువకుడుకి పుట్టుకతోనే చెవిటి,మూగ సమస్యలున్నాయి.వీటితో పాటు శరీరంలో అసాధారణ కదలికలు, చేతులు,కాళ్ల తనకు తెలియ కుండానే కదులుతుంటాయి.ప్రైవేటు ఆసుపత్రిలో చూపిస్తే శస్త్ర చికిత్సకు రూ.లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.ఎంతో ఆవేదనతో ఆ కుర్రాడిని తల్లిదండ్రులు నిమ్స్ కు తీసుకొచ్చారు.పరిశీలించిన వైద్యులు డీప్ బ్రెయిన్ స్టిములేషన్ (డీబీఎస్) చికిత్సతో ఉపశమనం కల్పించవచ్చని వివరించి వైద్యం చేశారు..

**ఏమిటీ ఈ డీబీఎస్...**

డిబిఎస్ అనేది అధునాతన న్యూరో సర్జికల్ ప్రక్రియ.ఇందులో ఎలక్ట్రోడ్లున్న చిన్న పరికరాన్ని మెదడులో అమర్చుతారు.ఆ వైర్లు మెదడు బయట ఉన్న బ్యాటరీ,ఇతర పరికరాలకు అనుసంధానమై ఉంటాయి. వైర్లు, బ్యాటరీ బయటకు



కనిపించకుండా. చర్మం లోపలుండేలా సర్జరీ సమయంలోనే ఏర్పాట్లు చేస్తారు.బయట నుంచి ప్రోగ్రామింగ్ ద్వారా మెదడులోని నిర్దిష్ట ప్రాంతాలకు విద్యుత్తు ప్రేరణలను అందేలా చూస్తారు. ఇవి అసాధారణ మెదడు కార్యకలాపాలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇదంతా ఆటోమేటిక్గా జరుగుతుంది. ఫలితంగా శరీరంలో వణుకు, అసంకల్పిత కదలికలను తగ్గించి రోగికి ఉపశమనం కలిగిస్తుంది. తన పనులు తాను చేసుకునేసామర్థ్యం వస్తుంది.

**ఎవరికి అవసరం...**

ముఖ్యంగా శరీరంలోని అసాధారణ కదలికల ఇబ్బందులు,ఇతర న్యూరోలాజికల్ డిజార్డర్లకు డీబీఎస్‌ఈ ఉపశమనం లభిస్తుంది. నిమ్స్ ఏడాది కాలంలో 130 మందికి ఈ చికిత్స ద్వారా ఊరట కల్పించారు.ఈ చికిత్సకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఒక్కో రోగికి రూ.25 లక్షలు వసూలు చేస్తున్నారు.నిమ్స్ 100 మందికి ఆరోగ్యశ్రీ,సిఎం రిలీఫ్ ఫండ్ కింద చికిత్స అందించారు.ఈ పథకాల కిందకు రాని రోగులకు కార్పొరేట్ స్థాయిలో పోల్చితే తక్కువకే సేవలు అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.పార్కిన్సన్స్,శరీరంలో అసాధారణ కదలికలు,మూర్ఛతోపాటు కుంగుబాటు సమస్య, ఓసీడీ లాంటి మానసిక రుగ్మతలకు సైతం డిబిఎస్ తో నాణ్యమైన చికిత్సలు అందించవచ్చని వైద్యులు తెలిపారు.,

# దుప్పల గట్టు శ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖులు

మఠంపల్లి, నవంబర్4(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండాలో కొన్ని వందల సంవత్సరాలచరిత్ర కలిగినదుప్పల గట్టు బంగారు మైసమ్మ తల్లి జాతర ఈనెల 15,16,17 తారీఖులలో నిర్వహించనున్నారు. ఈక్రమంలో గత మూడురోజుల క్రితం నూతన విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజైన



సోమవారం అమ్మవారిని మఠంపల్లి ఎస్ ఐ పెద్దపంగు బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వీరి వెంటమాజీ సర్పంచ్ సక్రియ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుంగశిష్యుడు మాలోతు బాబు నాయక్,సేవాలాల్ నియోజకవర్గఅధ్యక్షులు తులసి రామ్ నాయక్, మాఖం నరసింహ రావు,తండా పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బోధన్ లో శ్రీ ఏక చక్రేశ్వర శివాలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది



తెలంగాణ పత్రిక బోధన్ నవంబర్. 3.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఈరోజు శివాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేయటం మరియు ఈరోజు అన్నదాత శ్రీధర్ గౌడ్ మరియు విమల సాయి చక్రధర్ చంద్రశేఖర్ గౌడ్ కృష్ణవేణి ఉమారాణి మరియు వీరి కుటుంబ సభ్యులతో అందరూ కలిసి ఈరోజు శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ హ రి కాంతచారి మరియు రాములు గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్నదాన మరియు అన్నప్రసాదని స్వీకరించడం జరిగింది అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారికి శివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరుకున్నారు.

# రైతు బజార్ సమీపంలో రోడ్డు పై లోతైన గుంత

- ఇరవై రోజులైనా పట్టించుకోని అధికారులు



హుజురాబాద్ నవంబర్ 03 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో రైతు బజార్ సమీపంలో నడిరోడ్డుపై పెద్ద గుంతపడి పరిస్థితి దయనీయంగా మారింది. నిత్యం ఆటోలు, ఇతర వాహనాలు తిరిగే ఈ మార్గంలో, రోడ్డు మధ్యలో ఏర్పడిన లోతైన గుంతల కారణంగా వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే రోడ్డు బాగు చేయాలని స్థానిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, 23వ వార్డులోని ఈ దెబ్బతిన్న దారికి మరమ్మతులు చేపట్టి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని వార్డు నివాసులు కోరుతున్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది వేణుగోపాలకృష్ణ



సంగారెడ్డి నవంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ సంగారెడ్డి లోని అంబేద్కర్ మైదానంలో సోమవారం వాకర్స్ తో మాట్లాడుతూ, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతిరోజు గంట పాటు వాకింగ్, మరియు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు అని తెలిపారు. వాకింగ్ ద్వారా శరీరంలోని రోగాలు చెమట రూపంలో బయటకు వెళ్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు వాకింగ్ చేసినట్లయితే నొప్పులు గాని రోగాలుగాని మన దరి చేరవని ఆరోగ్యంగా ఉంటామని ఆయన తెలిపారు. డాక్టర్ ఫీజు లేకుండా ఒక్కరోజు ఒక గంట సేపు ఉదయం వాకింగ్ మరియు యోగ ద్వారా మనము ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని హాస్పిటల్ వెళ్లే అవసరం లేదని ఆయన తెలిపారు. నిత్యం వస్తున్నటువంటి వాకింగ్కు వచ్చే అందరితో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతిరోజు అందరూ ఇలాగే వచ్చి వాకింగ్ చేసి యోగ చేసుకుని వెళ్లి ఎవరి పనులు వాళ్ళు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఐకెపి సెంటర్లను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

భీమదేవరపల్లి మండల ప్రతినిధి బుగ్గ సుధీర్ కుమార్ నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)



ఈరోజు భీమదేవరపల్లి మండలంలోని భీమదేవరపల్లి, కొత్తకొండ, వంగర, మాణిక్యాపూర్ గ్రామాలలో ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి మరియు వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి మాట్లాడుతూ సకాలంలో వడ్లు కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతు సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

# శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు

- పూజలో పాల్గొన్న తాహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి

ఆత్మకూర్ నవంబరు 03, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత మహాదేవ స్వామి ఆలయం లో కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ జగన్ మోహన్ రెడ్డి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శరత్ శర్మ, శ్రావణ్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,02 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 41 రోజులపాటు అయ్యప్ప దీక్ష చేపట్టిన పిట్ల ప్రణయ్ అనే కన్య స్వామి గృహంలో నిర్వహిస్తున్న అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం తలారి మల్లేష్ గురుస్వామి చేతులమీదుగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు, భక్తి గీతాలు భజన కీర్తనల మధ్య అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలారి మల్లేష్ గురు స్వామి, రాజేష్ గురుస్వామి, నిత్యాన్నదాన ప్రభు ఆగం రవీందర్ గౌడ్ గురుస్వామి, లక్ష్మణ్ గురు స్వామి,మంగళపర్తి శ్రీనివాస్ గురుస్వామి, అల్లిపూర్ ప్రభాకర్ గురుస్వామి, శ్రీనివాస్ యాదవ్ స్వామి, రవితేజ ,పరమేశ్వర ,నరేష్ సింగ్,సదాశివ,నిరంజన్,రాజు ,సాయిగౌడ్ ,భాను,అంకిత్,సుధాకర్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

-పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి



శివంపేట/తెలంగాణ పత్రిక 03

శివంపేట మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన గంపల పోచయ్య గత కొన్ని రోజులతో అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందడం జరిగింది ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి ఆ బాధిత కుటుంబానికి పరమార్శించి ఆర్థిక సాయం 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కుమార్, గంపల శ్రీనివాస్, ఉప్పరి వెంకటేష్, బొల్లారం శ్రీనివాస్, వంకి శ్రీనివాస్, శ్రీరాములు, వీరబోయిన బిక్షపతి, గంపల గణేశ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా సగర సంఘం ప్రతిభా పురస్కారాలు అందజేత...

వీణవంక ప్రతినిధి, నవంబర్ 3 ( తెలంగాణ పత్రిక).



తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల అవార్డు బహుమతుల ప్రధాన ఉత్సవం నిర్వహించారు. వీణవంక మండలంలోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన పొట్ల శ్రీ వెస్టన్ డాన్సు విభాగంలో ప్రతిభ కనబర్చింది. కాగా,ఆ చిన్నారి ప్రత్యేక బహుమతికి ఎంపిక కాగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆమెకు మెడల్‌తో పాటు సర్టిఫికెట్, షీల్డు, నగదు బహుమతి అందజేశారు. అలాగే జిల్లాకు చెందిన పలువురికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పరి శేఖర సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదబుద్దుల సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, నాయకులు మార్క సురేష్, ఉప్పరి మహేందర్ సగర, గారు,. శ్రీ సాయి గణేష్ సగర, కానిగంటి శ్రీనివాస్ సగరతో పాటు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

-అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు
-పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి
-రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-వేములవాడ, కోనరావుపేట మండలాల్లో మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వేములవాడ, నవంబర్, 03, తెలంగాణ పత్రిక:

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి,



ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. లికపాస్ కిసాన్‌లిలో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చుకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

ఊరుకొండ నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా ఊరుకొండ మండలం జగబోయినపల్లి గ్రామంలో పత్తి కొనుగోలు కేంద్రం సిసిఐను ఎమ్మెల్యే ప్రారంభించారు.సోమవారం రోజు జగబోయింపల్లిలో శ్రీ సాయి గణేష్ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)ను నాయకుల మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది. రైతులు తాము పండించిన పత్తి నేరుగా సిసిఐ లో అమ్ముకోవచ్చు అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఊరుకొండ మండలంలో రాచాలపల్లి నుండి మాదారం వరకు వేస్తున్న బీటీ రోడ్డు పనులను కూడా ఎమ్మెల్యే



అనిరుద్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.సుమారు 3 కిలో మీటర్లు, 2 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది.ఈ రోడ్డు నిర్మాణంతో మాదారం మరియు పరిసర గ్రామాల ప్రజలకు తిప్పలు తప్పుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.అలాగే ఊరుకొండపేటలో సిసి రోడ్డు



పనులను ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది.600 మీటర్ల పొడవు,22 ఫీట్ వెడల్పుతో సుమారు 1కోటి 25 లక్షలతో ఈ రోడ్డును నిర్మిస్తున్నారు.ఈ రోడ్డుతో ఊరుకొండపేట దశ మారనుందని, ఈ రోడ్డు నిర్మాణంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన జెట్ మోటార్ ను కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నవంబర్ 17న.చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రమేష్ మాదిగ.

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 3

పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీం కోర్టు న్యాయవాది” సిజేఐ గవాయిపై జరిగిన దాడిపై నవంబరు 17 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, పిలుపుమేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్,, మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని



వెంకటాపురం మండల ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ,యాసం మహేష్ మాదిగ,ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ మాదిగ,ఉపాధ్యక్షులు కొడారి సత్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి, చెన్నం రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చెన్నం గౌతం మాదిగ,మరియు బలుసు పాటి చిరంజీవి, మాదిగ కుక శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి కుమార్తె వివాహనికి హాజరై ఆశీర్వదించిన విశిష్ట అతిథులు

వేములవాడ, నవంబర్, 03, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణనికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి సరిత మూడవ కుమార్తె సౌభాగ్యలక్ష్మి పవన్ తో కళ్యాణ మహోత్సవం తేదీ :2-11-2025 ఆదివారం రోజున శ్రీనివాస కళ్యాణం మండపం వేములవాడ లో ఘనంగా విశిష్ట అతిథులు బంధువులు మిత్రుల మధ్య వివాహ వేడుక జరిగింది వధూవరులను అక్షతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర విశిష్ట నాయకులు అతిథులు తెలంగాణ ఉద్యమ ఫోరం అధ్యక్షులు శ్రీ చీమ శ్రీనివాసరావు



వేములవాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీతారెడ్డి జానకిరెడ్డి తెలంగాణ వేములవాడ జేఏసీ నాయకుడు బొజ్జ కనకయ్య నేరెళ్ల తిరుమల గౌడ్. ఉద్యమ పోరం జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా. కనకం కుమారస్వామి కరీంనగర్. రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు శ్రీనివాస్. డాక్టర్ ఆడెపు చెందు కనపర్తి హనుమాన్లు. మొగులోజీ లక్ష్మీరాజం. డొంగరి లక్ష్మీరాజం గుమ్మడి రాజేశం చిలుముల రమేష్. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర వ్యాపార సంఘ సభ్యులు రాష్ట్ర నాలుమూలల నుండి వచ్చిన కళాకారుల బృందం మరియు మిత్రులు బంధువులకు నా యొక్క కుమార్తె వివాహానికి వచ్చి ఆశీర్వదించిన విశిష్ట అతిథిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన యెల్ల పోశెట్టి సరిత దంపతులు.

# ఎస్సి సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగంపై జిల్లా కలక్టర్ కు పిర్యాదు

మఠంపల్లి, నవంబర్ 4(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్సి సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయగా అట్టి నిధులను గ్రామ స్థాయిలో ఉన్న నాయకులు ఎస్సి వాడలో పనులను చేయించకుండా ఇతర సామాజిక వర్గాలకు లబ్ది చేకూరె విధంగా సి సి రోడ్డు నిర్మాణం చేపట్టారంటూ టి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాని కార్యదర్శి చిలక దేవబిక్షం మాదిగ సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ డే లో పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం పై ఎస్సి ఎస్టీ కమిషన్ కు, మానవ హక్కుల సంఘానికి పిర్యాదు చేయనున్నట్లు ముఖ్యంగా పంచాయతీ రాజ్ ఏ ఇ పై కూడా పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అప్పటి కి అధికారులు చర్యలు తీసుకోకుంటే కోర్టు లో పిటిషన్ దాఖలు చేస్తానని తెలిపారు.





# పెరుగుతున్న అయ్యప్పస్వామి మలాదారులు

**-ఒక్కరోజే 86 మంది అయ్యప్పస్వామి దీక్షా**
**-ఈ నెల 5 న కార్తీక పౌర్ణమి వేడుకలు,పడిపూజ,సామూహిక సత్యనారాయణ వ్రతం**

నర్సంపేట, నవంబర్ 3 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి దీక్షా చెప్పట్టే మాలాదారులు రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నది.కార్తీక సోమవారం ఒక్కరోజే 86 మంది స్వాములు అయ్యప్పదీక్షా చేపట్టారు.ఐతే అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్ ఆధ్వర్యంలో దేవాలయ సిల్వర్ జూబ్లీ మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు.మాలధారణ చేపట్టిన స్వాములకు దీక్షా నియమాలను దేవాలయ



ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా వివరించారు.

**ఈ నెల 5 న కార్తీక పౌర్ణమి వేడుకలు,పడిపూజ,సామూహిక సత్యనారాయణ వ్రతం**

శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ మండల పూజల మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అయ్యప్పస్వామి దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్టు



చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల 5 కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం చేపడుతున్నామని పేర్కొన్నారు.అదే రోజు కార్తీక దీపోత్సవం,అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ కార్యక్రమం చేపడుతున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు సైపా సురేష్ తెలిపారు.

## 'అమ్మకు అక్షరమాల': జన్నారం మండలంలో ఉల్లాస్ కార్యక్రమం విజయవంతానికి శిక్షణ

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 3:

జన్నారం మండలం: అక్షరాస్యత దిశగా అడుగులు మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'ఉల్లాస్ (ULLAS) – న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం'లో భాగంగా 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి మండల యంత్రాంగం సన్నాహాలు చేసింది. ఇందులో భాగంగా మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు చెందిన ఇద్దరు ఓబీ (OB)లు, ఒక వీఓఏ (VOA) లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం మాట్లాడుతూ.. జిల్లాలోని నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించడానికి వాలంటీర్ టీచర్లను ఎంపిక చేసి 'ఉల్లాస్' యాప్‌లో నమోదు చేయడం



జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సీఆర్పీ (CRP)లచే గ్రామ సంఘాల నుండి ఎంపికైన ఓబీలు, వీఓఏలకు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. వారు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, గ్రామ స్థాయిలో వాలంటీర్లను, నిరక్షరాస్యులను సమన్వయం చేసి, అక్షర కేంద్రాల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని అందరూ అంకితభావంతో విజయవంతం చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ?ఈ శిక్షణా కార్యక్రమంలో జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఏపీఎం లలిత, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరలక్ష్మి, ఎస్ఈఆర్పీలు, సీఆర్పీలు రజిత, స్వప్న, వయోజన విద్య శాఖ డీఆర్పీ సుమన్ లతో పాటు జన్నారం మండలంలోని అన్ని గ్రామాల నుండి ఓబీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లోకపావళి కూడా పాల్గొన్నారు. ఈ శిక్షణతో 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం ద్వారా జన్నారం మండలం పూర్తి అక్షరాస్యత సాధించే దిశగా బలమైన అడుగు వేసింది.

## బంజారా నగర్, స్వరాజ్ నగర్ ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**-నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు. పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం.**

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 3

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ బంజార నగర్, స్వరాజ్ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. ఇంటింటి ప్రచారం చేపట్టిన. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని తెలిపారు. నవీన్ గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని



అమలు చేస్తోంది అని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి



నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న,వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు పరమేష్ నాయకులు సందీప్, కాలేబ్, జగ్జీవన్, సమీర్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన ధాన్యం సేకరణ,రోడ్డెక్కిన రైతులు

**-మద్దతు తెలిపిన బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు**

ముస్తాబాద్ నవంబర్ 03(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్ గ్రామంలో ధాన్యం సేకరణ జరగడం లేదని సోమవారం రోజున రైతులు రోడ్డెక్కారు.రైతులకు బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలుపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ సెంటర్ లో ఇప్పటికే రెండు లారీలు నిండి ఉండగా ఏ రైస్ మిల్ కూడా ధాన్యం దించుకోకపోవడం,అలర్ట్మెంట్ లేదు అని సమాధానం ఇవ్వడం ప్రభుత్వం సిగ్గు చేటని సంబంధిత అధికారులు ఏం చేస్తున్నట్టు అని



ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవైపు అకాల వర్షాల వల్ల రైతులు ఐకేపీ సెంటర్ లలో హరిగోసలు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వం దిగి వచ్చి ధాన్యం సేకరించాలని,లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ ధర్నా



కార్యక్రమంలో రైతులతో పాటు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పొన్నాల సత్యం రెడ్డి,మండల కార్యదర్శి నర్ర ప్రశాంత్ రెడ్డి,బూత్ అధ్యక్షులు మహేష్,గణేష్,శ్రీకాంత్,రాజు,బీఆర్ఎస్ పార్టీకి చెందిన నక్కా దాసరి రవి,బాల్ రెడ్డి,సతీష్ పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**-ప్రజావాణికి 149 దరఖాస్తులు**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల నవంబర్ 03(తెలంగాణ పత్రిక)

ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా సమీపృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా,ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.మొత్తం 149 అర్జీలు రాగా వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన



దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి?తదితర వివరాలపై ఆరా తీశారు.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు.మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు.రెవెన్యూకు 58,డీఆర్డీఓకు 20,హౌసింగ్ 14,ఎస్డీసీ 11,డీపీఓ 7,డీఈఓ 6, డీఎంహెచ్ఓ,సెస్ కు ఐదు చొప్పున,మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున,డీసీఎస్ఓ,ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున,డీసీఓ,ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్,డీఎస్సీడీఓ,డీవీహెచ్ఓ,డీఎం ఆర్టీసీ సిరిసిల్ల,జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ,ఇరిగేషన్,ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాభాయ్,డీఆర్డీఓ శేషాద్రి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## తొగరపల్లి గ్రామంలో ప్రశాంత్ గౌడ్ సహాయంతో ఐ మాస్ టులైటింగ్ పెట్టించాడు



సంగారెడ్డి నవంబర్ 03 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.......

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగుర్పల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రశాంత్ గౌడ్ తన సొంత నిధులతో రూ. 75000 ఖర్చుతో పాత మసీదు వద్ద నూతన ఐమాస్ట్ లైటింగ్ ను గ్రామ పెద్దల తో సమక్షంలో కలిసి ప్రారంభించారు. గత నాలుగు ఐదు సంవత్సరాలుగా వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రశాంత్ గౌడు తమ సమస్యలను విని సొంత నిధులతో లైట్లు ఏర్పాటు చేయించాలని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి సేవ చేసే యువ నాయకులు ప్రతి ఊరికి అవసరమని గ్రామస్తులు తెలిపారు. భవిష్యత్తులో ప్రశాంత్ గౌడ్ తీసుకునే నిర్ణయాలకు తాము అండగా ఉంటామని గ్రామస్తులు హామీ ఇచ్చారు.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ విజయవంతం చేయాలి

**-జిల్లా అధ్యక్షుడు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ పిలుపు**



వనపర్తి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) నవంబర్ 03 :

వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు వనపర్తి పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో నవంబర్ 9వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న "ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ"ను ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండం, ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన కార్పొరేషన్ ఏర్పాటు, సమాన పనికి సమాన వేతనం, అవుట్సోర్సింగ్ ఏజెన్సీల రద్దు, ఉద్యోగ భద్రత కల్పన వంటి అంశాలపై ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టిని ఆకర్షించనున్నామని పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలోని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈ సభలో పాల్గొని, తమ ఐక్యతను, బలాన్ని ప్రదర్శించి సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## నవంబర్ 17న.చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రమేష్ మాదిగ.**



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 3

పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీం కోర్టు న్యాయవాది" సిజేఐ గవాయిపై జరిగిన దాడిపై నవంబరు 17 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, పిలుపుమేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్,, మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని వెంకటాపురం మండల ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ,యాసం మహేష్ మాదిగ,ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ మాదిగ,ఉపాధ్యక్షులు కొడారి సత్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి, చెన్నం రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చెన్నం గౌతం మాదిగ,మరియు బలుసు పాటి చిరంజీవి, మాదిగ కుక శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

వాంకిడి, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలోని చిన్న బెండర గ్రామంలో ఆంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గు ర్నులే నారాయణ పాల్గొన్నారు. ఆయన స్వామి వారి దర్శనం చేసుకొని, భక్తులందరికి ఆంజనేయ ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన అన్నప్రసాదంలో భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా గుర్నులే నారాయణ మాట్లాడుతూ, సమాజంలో భక్తి, ఐకమత్యం, సేవా భావం పెంపొందాలని అన్నారు. కార్యక్రమంలో చిన్న బెండర మాజీ సర్పంచ్ అన్నరావు, వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు, మెంగజీ, శివాజీ, బాబురావు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో భక్తి భావంతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# కదలని గ్రామ చెత్త సేకరణ ట్రాక్టర్ -ఇబ్బంది పడుతున్న ప్రజలు

-గ్రామంలో పేరుకుపోయిన చెత్త

వనపర్తి జిల్లా నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):



పెబ్బేరు మండల పరిధిలోని కొత్త సూగూర్ గ్రామంలో గత నెల రోజులుగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు డ్రైవర్ లేకపోవడంతో గ్రామం చెత్తమయం అవుతోంది. వీధుల్లో, రోడ్ల వెంబడి, ఇళ్ల ముందర చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. గ్రామస్తుల వివరాల ప్రకారం, చెత్తను సకాలంలో తీసుకెళ్లకపోవడంతో చాలా మంది ఇళ్ల వద్ద పేరుకుపోయిన చెత్తను రోడ్ల పక్కన పడేస్తున్నారు. దాంతో గ్రామం అంతా అస్వచ్ఛంగా మారి, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని సార్లు గ్రామ సెక్రటరీకి చెప్పినా పట్టించుకోవడం లేదు. అధికారులు చూడనట్టే ఉన్నారు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ లేకపోవడంతో చెత్త సేకరణ పూర్తిగా నిలిచిపోయిందని, దీని ఫలితంగా దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ సెక్రటరీ, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ట్రాక్టర్ డ్రైవర్‌ను నియమించి చెత్తను సేకరించాలంటూ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ వినియోగదారుల దినోత్సవం



కోదాడ తెలంగాణ పత్రిక నవంబర్ (3)

పత్రికా ప్రకటన ఈరోజు అనగా తేదీ 03- 11 -2025 నా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోదాడ కార్యాలయం నందు CONSUMER DAY కార్యక్రమంలో వినియోగదారుల వివిధ సమస్యలను పరిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో , కోదాడ టౌన్ ,కోదాడ రూరల్ ,, మేళ్లచెరువు, చిలుకూరు , చింతలపాలెం మండలం నుంచి 100 మంది పైన వినియోగదారులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవనీయులైన కోదాడ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం వెంకన్న గారు మరియు కోదాడ టౌన్ ఏఈ ,కోదాడ రూరల్ ఏఈ, చిలుకూరు ఏఈ, మేళ్లచెరువు ఏఈ, చింతలపాలెం ఏఈ , ఈ కార్యక్రమంలో పాల్గొని వినియోగదారుల యొక్క సమస్యలని పరిష్కరించడం జరిగినది ఇట్లు బానోతు నరసింహ నాయక్ ,ఏఈ ఆపరేషన్ కోదాడ టౌన్

# హజ్రత్ అమీనోద్దీన్ ఔలియా ఉర్సును ఘనంగా నిర్వహించండి

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

ఊరుకొండ నవంబర్ 03 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేటలో హజ్రత్ అమీనోద్దీన్ ఔలియా ఉర్సును ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు మండలంలో పర్యటనలో భాగంగా హజ్రత్ అమినోద్దీన్ ఔలియా దర్గా వద్దకు ఎమ్మెల్యే రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సారి ఉర్సును ఘనంగా నిర్వహించాలని అన్నారు. దర్గాకు డెవలప్మెంట్ కొరకు తనవంతు కృషి చేస్తానని మైనారిటీ సోదరులతో అన్నారు.

# పోరాటాల నుంచి పేదరికంలోకి: పూర్వ నక్సలైట్ దయనీయ జీవితం

-వ్యవసాయ భూమి కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయం

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 3 :

మంచిర్యాల జిల్లా (జన్నారం): ఉద్యమ ఆశయాల కోసం ఐదేళ్లపాటు అడవి బాట పట్టిన ఒక మహిళ.. ఇప్పుడు నిరుపేదరికంతో, పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ముందు చేతులు చాచింది. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం మొర్రిగూడ గ్రామానికి చెందిన ఒక పూర్వ నక్సలైట్, తన కుటుంబానికి జీవనోపాధి కల్పించేందుకు వ్యవసాయ భూమిని కేటాయించాలని కోరుతూ జిల్లా అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం జన్నారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ఈ విన్నపాన్ని తహసీల్దార్ (ఎమ్మార్వో) రాజా మనోహర్ రెడ్డికి సమర్పించారు. నక్సల్స్ ఉద్యమం నుంచి లొంగిపోయిన తర్వాత కూడా ఎలాంటి ప్రభుత్వ సహాయం అందక, రోజువారీ కూలీ పనులతో బతుకు బండి లాగుతున్న తమ దయనీయ పరిస్థితిని ఆమె దరఖాస్తులో వివరించారు.

**అడవిలో ఐదేళ్ల జీవితం: ఆశయాల కోసం అంకితం**

దరఖాస్తుదారు తన యవ్వనంలో, అంటే 1994 నుంచి 2000 సంవత్సరం వరకు దాదాపు ఐదేళ్లపాటు మావోయిస్టు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆమె ఖమ్మం, వరంగల్ ప్రాంతంలో పనిచేసిన సీపీఐ (ఎంఎల్) ప్రజా ప్రతిఘటనకు చెందిన 'విజయక్క దళం'లో సభ్యురాలిగా పనిచేశారు. అడవి జీవితం, పోరాటాల మధ్యే ఆమె జీవితంలో మరో ముఖ్య ఘట్టం నమోదైంది. 1998లో, అదే దళానికి చెందిన నాయకుడు, బత్తుల ప్రకాష్ (ప్రదీప్)ను ఆమె ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ వివాహం కులాంతర వివాహం కావడం గమనార్హం. తాను షెడ్యూల్డ్ తెగ (కోయ)కు చెందినవారు కాగా, ఆమె భర్త షెడ్యూల్డ్ కులం (మాల)కు చెందినవారని ఆమె దరఖాస్తులో స్పష్టంగా పేర్కొన్నారు.



**లొంగుబాటు తర్వాత నిరాశ: దక్కని పునరావాసం**

ఉద్యమ కార్యకలాపాలకు స్వస్తి చెప్పి, సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్న ఈ మహిళ 21.03.2000న వరంగల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ముందు లొంగిపోయారు. ఆ తర్వాత రెండేళ్లకు, ఆమె భర్త బత్తుల ప్రకాష్ కూడా 2002లో అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం ఇద్దరూ నక్సలైట్ కార్యకలాపాలకు దూరంగా, మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం మొర్రిగూడ (భర్త స్వస్థలం)లో సాధారణ జీవితం గడుపుతున్నారు. లొంగిపోయి ఇన్ని సంవత్సరాలు గడిచినా, ఆమెకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎలాంటి పునరావాస ప్రయోజనాలుగానీ, ఆర్థిక సహాయం గానీ అందలేదని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**పిల్లల చదువు, బతుకు భారమైన బరువు**

?ఈ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పెద్ద కుమారుడు బి. అనుషీల్ (19) బీఏ ప్రథమ సంవత్సరం చదువుతుండగా, చిన్న కుమారుడు బి. ఠాగూర్ (16) ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. పిల్లల విద్య, ఆరోగ్యం, పోషణ ఖర్చులు తీర్చలేని దయనీయ స్థితిలో ఉన్నామని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.

"నక్సలైట్ ఉద్యమంలో జీవితంలో ఎక్కువ భాగం గడపడం వల్ల మేము ఎలాంటి ఆస్తులు సంపాదించుకోలేకపోయాం. ప్రస్తుతం మా





జీవనోపాధి కేవలం దినసరి కూలీ పనులు మాత్రమే. కూలీ పనులు సరిగా దొరకని రోజులు కుటుంబం గడవడం కష్టంగా మారింది," అని ఆమె వివరించారు.

**మానవతా దృక్పథంతో భూమి కేటాయింపుకు విజ్ఞప్తి**

ప్రస్తుతం నిరాధారంగా, పేదరికంలో మగ్గుతున్న తమ కుటుంబ సభ్యుల జీవనోపాధి కోసం జన్నారం మండలంలో వ్యవసాయ భూమిని కేటాయించాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు. "వ్యవసాయ భూమి అందిస్తే, మేము వ్యవసాయం చేసి మా కుటుంబాన్ని పోషించుకుంటాము. పిల్లలను బాగా చదివించుకుంటాము. న్యాయం మరియు మానవతా కారణాల దృష్ట్యా మా దరఖాస్తును పరిగణలోకి తీసుకుని తక్షణమే భూమిని మంజూరు చేయాలని మేము ప్రార్థిస్తున్నాము," అని ఆమె తన దరఖాస్తులో పేర్కొన్నారు. నక్సల్స్ ఉద్యమం నుంచి లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అడవి నుంచి జనజీవన స్రవంతిలోకి వచ్చిన ఈ పూర్వ నక్సలైట్ కుటుంబానికి న్యాయం చేకూర్చేందుకు అధికారులు సానుకూలంగా స్పందిస్తారని మొర్రిగూడ గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పెండ్లికి తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ అటకెక్కేసింది

-కళ్యాణ కష్టాలు....తాహతుకు మించి ఆర్భాటాలు
-మధ్యతరగతిపై అప్పుల భారం...
-ఈవెంట్లుగా మారిన పెండ్లిండ్లు...
-తక్కువ ఖర్చుతో పూర్తయ్యే వివాహాలూ ఉన్నాయ్...!!
-మొదలైన మ్యారేజ్ సీజన్...
-సినీ నటులు,సెలబ్రిటీల వివాహాలకు కొన్ని పత్రికలు,చానళ్లు అధిక ప్రాధాన్యం ...

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 03:



పెండ్లిండ్ల సీజన్ ప్రారంభమైంది. ఒకర్ని చూసి మరొకరు తమ పిల్లల పెండ్లిండ్లు ఆర్భాటంగా చేయాలని పోటీలు పడుతున్నారు.ఎవరి ఆర్థిక పరిస్థితులు వారికి ఉన్నా, దానికి తగ్గట్టే సర్దుకొని మూడుముళ్లు కానిచ్చేద్దాం అని భావించట్లేదు.అప్పు చేసైనా ఆడంబరంగా ఆడపిల్లల్ని మెట్టినింటికి పంపాలని తల్లిదండ్రులు భావిస్తున్నారు.ముహూర్తాల సెంటిమెంట్‌తో ఈనెల 12 నుంచి డిసెంబర్ 16 వరకు దేశంలో దాదాపు 48 లక్షల పెండ్లిండ్లు జరగనున్నట్టు ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ఈ సీజన్‌లోనే లక్ష వివాహాలు జరుగుతాయని అంచనా.ఇప్పటికే సిటీల్లోని అన్ని కళ్యాణమండపాలు, ఫంక్షన్ హాళ్లు బుక్ అయిపోయాయి.వాటి అద్దెలు కూడా రెండు నుంచి మూడింతలు పెరిగాయి.గతంలో పెండ్లి అంటే కులవృత్తుల సమాహారం.ఇప్పుడు అదో ఈవెంట్‌గా మారిపోయింది. పెండ్లికి ముందే ప్రీ వెడ్డింగ్ షూట్'తో మొదలై, అప్పగింతల వరకు అంతా ఆర్భాటమే! ఆ పెండ్లి తంతుని గొప్ప గా సోషల్ మీడియాలో పోస్ట్ చేసుకోవడం పరిపాటిగా మారింది. ఆ ఈవెంట్స్‌ను చూసిన సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు కూడా ఆ స్థాయిలో తమ బిడ్డల పెండ్లిండ్లు చేయాలని భావించడం, దానికోసం ఉన్న ఆస్తుల్ని అమ్ముకోవడమో,తనఖా పెట్టుకోవడమో, అధిక వడ్డీలకు అప్పులు తేవడమో చేస్తూ నానా హైరానా పడుతున్నారు.పెండ్లి అంటేనే భరించలేని స్థాయి ఖర్చుగా మారిపోయింది. ఇటీవలి కాలంలో సినీ నటులు, సెలబ్రిటీల వివాహాలకు కొన్ని పత్రికలు,చానళ్లు అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రచారం చేస్తున్నాయి.వాటి ప్రభావం కూడా వధూవరులపై ఉంటోంది. ఆ స్థాయిలో కాకున్నా, ఉన్నంతలో 'గొప్ప'గా పెండ్లి చేసుకోవాలని ఆశపడుతున్నారు. ఆ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్తున్నారు. బిడ్డల కోరిక కాదనలేక తల్లిదండ్రులు అప్పులు చేసి,ఆస్తులు అమ్మి హంగు ఆర్భాటాలకు ప్రాధాన్యత ఇవ్వక తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సామాన్యుల అగచాట్లుఇంట్లో ఆడపిల్ల పెండ్లి చేయడానికి సామాన్యులు నానా అగచాట్లు పడుతున్నారు.కట్నకానుకలు,పెరిగిన ధరలతో పెండ్లితంతు తలకుమించిన భారం గా మారుతోంది. ఈ క్రమంలో తమకున్న భూములు,ప్లాట్‌లను విక్రయించేందుకు చూస్తే.. ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ లేక ధరలు తగ్గిపోయి కొనేవారు కరువయ్యారు. అప్పు చేద్దామంటే,అధిక వడ్డీలు భయపెడుతున్నాయి.బంధువులు, స్నేహితుల నుంచి చేబదుళ్లు తప్పట్లేదు. ఆమాత్రం ఆస్తులు కూడా లేని కుటుంబాల అవస్థలు అన్నీఇన్నీ కావు. పెరిగిన ధరలు... పెండ్లి అంటేనే బంధుమిత్రుల కోలాహలం. ఖర్చులు ఆ స్థాయిలో తప్పవు. కానీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అసమర్థపాలన వల్ల సామాన్యుల బతుకులు మరింత ఛిద్రం అవుతున్నాయి. కామన్‌మ్యాన్‌కు ద్రవ్యోల్బణం అంటే తెలియకపోవచ్చేమో కానీ, ఇంటి దగ్గరి అంగడిలో కిలో కందిపప్పు రూ.130 అనగానే కళ్లు తిరగడం ఖాయం.గతంలో ఎన్నడూ లేనట్టు ఇప్పుడు మార్కెట్లు,తోపుడు బండ్ల మీద కూరలు, ఉల్లిపాయలు,పండ్లు, ఆకుకూరలు సహా అన్నీ రూ.100కు రెండు కిలోలు, మూడు కిలోలు, నాలుగు కట్టలు అంటూ బోర్డులు తగిలించడం చూస్తూనే ఉన్నాం. రూ.100 అంటే అదేదో రూ.10తో సమానంగా మారిపోయింది. అలాగని సామాన్యుల జీత భత్యాలు దానికి తగినట్టు పెరిగాయా అంటే అలాంటిదేం లేదు. ఆదాయానికి మించి ధరలు, ఖర్చుల్ని పెంచి, ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బు వసూలు చేయడమే మోడీ మార్క్ ద్రవ్యోల్బణం. ఈ పెరిగిన ధరల్ని పెండ్లిండ్లలో భరించలేక తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారు.డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దిగజారడం అంటే కూడా దాదాపు ఇదే..! ఈ ప్రభావం ఇప్పుడీ పెండ్లిండ్లపై పడుతోంది.

**కార్పొరేట్ల ఆర్భాటం....**

ఈ పెండ్లిండ్ల సీజన్‌లో దాదాపు రూ.6 లక్షలకోట్లకు పైగా వ్యాపారం జరుగుతుందని వ్యాపారవర్గాలు అంచనా వేశాయి. కేవలం నెలరోజుల్లో అన్ని కోట్ల వ్యాపారం ఎవరికి ప్రయోజనాలు కలిగిస్తుందో అర్థం చేసుకోవాలి. ఈ వ్యాపార విస్తరణల కోసమే సోషల్ మీడియాలో సెలబ్రిటీల పెండ్లిండ్లు, ఇతర ఫంక్షన్లను కార్పొరేట్లు ప్రమోట్ చేస్తున్నారు. వీటివల్ల కొందరికి ఉపాధి లభించవచ్చుమో కానీ, అంతిమంగా పెండ్లి పేరుతో నష్టపోయేది సామాన్యులే! దీనివల్లే ఆడపిల్ల పెండ్లి అంటేనే ఆర్థిక భారం అనే భావన సమాజంలోకి విస్తృతంగా వెళ్తోందనే విషయాన్ని గమనించాలి.

**అన్నీ కాస్టీనే**

ఒక సామాన్య కుటుంబం ఆడపిల్ల పెండ్లి చేసేందుకు కట్నకానుకలతో కలిసి కనీసం రూ.10 లక్షల వరకు ఖర్చు చేయక తప్పట్లేదు. ఫంక్షన్‌హాల్స్ రేట్లు లక్షల్లోనే ఉంటున్నాయి. మండపం, అలంకరణలు, పెట్టిపోతలకు బట్టలు, బాజాభజంత్రీలు, భోజనాలు ఇతరత్రా ఖర్చులు గుదిబండగా మారుతున్నాయి.ఫంక్షన్ హాల్ కాకుండా ఇంటిదగ్గరే టెంట్ వేసి పెండ్లి చేద్దామన్నా, టెంట్‌హౌస్‌తో పాటు వంటసామాగ్రి అద్దెలూ తక్కువేం లేవు. అసలే చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్న మధ్యతరగతి కుటుంబాలు ఆడంబరాలకు వెళ్లలేక, ఉన్నంతలో సర్దుకోలేక ఆర్థికంగా నానా అగచాట్లు పడాల్సి వస్తోంది.

**ఇలా కూడా చేయొచ్చు...**

పెండ్లి అంటే ఆర్భాటమే కాదు. ఓ జంట కలకాలం సుఖంగా కలిసుండటమే. దానికోసం తక్కువ ఖర్చుతో చేసుకొనే వివాహాలూ ఉన్నాయి.వధూవరులు, వారి తరఫు బంధువులు అంగీకరిస్తే తక్కువ ఖర్చుతో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకోవచ్చు. ఆర్యసమాజ్ వంటి చోట్లా పెండ్లిండ్లు చేసుకోవచ్చు. కమ్యూనిస్టుల తరహాలో స్టేజ్ మ్యారేజ్‌లు చేసుకోవచ్చు. ఇవన్నీ తక్కువ ఖర్చుతో జరిగేవే. కేవలం హిందూ సంప్రదాయంలోనే కాదు.ఇతర మతాల్లో కూడా పెండ్లి అనగానే హంగుఆర్భాటం, ఖర్చులు సర్వసాధారణంగా మారాయి. ఎవరి సంప్రదాయంలో అయినా,ఇతర పద్ధతుల్లో అయినా, వధూవరుల్ని ఒక్కటి చేయడమే పెండ్లి లక్ష్యం. ఆ మూల సూత్రాన్ని వదిలేసి, ఆర్భాటాల కోసం అప్పులపాలై అవస్థలు పడుతూ, ఆడపిల్ల పెండ్లిని తలకు మించిన భారంగా మార్చేయడం ఎంతవరకు సమంజసం? సమాజం ఆలోచించాల్సిందే!!

**భయపెడుతున్న బంగారం ధర...**

బంగారం భారతీయులకు సెంటిమెంట్‌తో కూడిన ఆస్తి.పెండ్లి సమయంలో వీసమెత్తు బంగారమైనా తప్పనిసరి. ఇప్పుడా బంగారం రేటు భయపెడుతోంది. ప్రస్తుతం తులం (10 గ్రాములు) రూ.1.24 లక్షల వరకు ధర పలుకుతోంది.దీనితో కనీసం పుస్తెలు, ముక్కుపుడక,కమ్మలు వంటివి ఐదు తులాల్లో కొన్నా, రూ.6 లక్షలకు పైనే ఖర్చు అవుతోంది. ఆడపిల్ల తల్లిదండ్రులకు ఇప్పుడు బంగారమే పెద్ద సవాలుగా మారింది.ఆడపిల్ల పెండ్లికి తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ కూడా ధర పెరగడంతో అటకెక్కేసింది..

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్

రాజన్న సిరిసిల్ల నవంబర్ 03(తెలంగాణ పత్రిక)

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలు





పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

-హబ్సిగూడ సర్కిల్ కార్యాలయంలో సమావేశం

-వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్ ఈ ప్రణీత సోనీ

-వారంలో మూడు రోజులు బస్తి బాట కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని హబ్సిగూడ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజినీర్ (ఎస్ఈ) ప్రతిమ సోనీ అన్నారు హైదరాబాద్ ఉప్పల్ లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ హబ్సిగూడ సర్కిల్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హబ్సిగూడ సర్కిల్ ఎస్ఈ ప్రతిమ సోనీ ముఖ్య అతిథిగా హాజరై విద్యుత్ వినియోగదారుల నుండి ఫిర్యాదు లను స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్ఈ ప్రతిమ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో





ఏర్పడే సమస్యల గురించి వినియోగ దారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి అట్టి సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటామనీ , ఈ రోజు ఇరవై మూడు (23)ఫిర్యాదులు వచ్చాయని వాటికి పరిశీలించి సమస్యల పరిష్కరిస్తామని అన్నారు, విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకోవడానికి బస్తీ బాటను పడుతున్నామని ఈ బస్తి బాట వారంలో మూడు రోజులు మంగళవారం గురువారం శనివారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభఓ అవుతుందని ఏరియా కు చెందిన ఏ ఈ లైన్మెన్ విద్యుత్తు సిబ్బంది అందరూ కలిసి బస్తీ బాట కార్యక్రమం లో విద్యుత్ సమస్యల నివారణకై పనిచేయడం జరుగుతుందని ఎస్ఈ ప్రణీత సోనీ తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఈ సుబ్బారావు ఎస్ ఏ ఓ సూర్యనారాయణ ఏ డి ఈ రవీందర్ ఏ డి ఈ దశరథ్ నరహరి చక్రవర్తి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

-అధికారులపై చర్యలు తీసుకోండి

-తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య,ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్

మంచాల నవంబర్ 03 (తెలంగాణ పత్రిక ):-

రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం,ఆగపల్లి గ్రామపంచాయతీ శివారు నాగార్జునసాగర్ హైవే సమీపంలోని సర్వేనెంబర్ 191,187 లలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు వెంచర్ యజమానిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య, ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ సోమవారం



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి కి ఫిర్యాదు చేసారు.గతంలో రెవెన్యూ అధికారులకు చాలా సార్లు ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా రెండు రోజులు సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి బోర్డు నాటించారు.ప్రభుత్వ అధికారులను కాదని వెంచర్ నిర్వాహకులు బోర్డుని అక్కడ నుంచి తీసివేయడంతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్థానిక రెవిన్యూ అధికారులు వెంచర్ యాజమాన్యంతో కుమ్మక్కై ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న ఏం మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ భూమిని కాపాడకుండా వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని,ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు నిర్మాణానికి సహకరించిన అధికారులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కబ్జాకు గురైన భూమి విలువ మార్కెట్ రేటు ఒక ఎకరం రూ.4 కోట్ల వరకు ఉంటుందని విలువైన భూమిని కాపాడడంలో విఫలమైన స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.లేని యెడల మంచాల మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట,నవంబర్ 3,తెలంగాణ పత్రిక:

నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం లక్షెట్టిపేట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వెంకటేశ్వర కాటన్ మిల్ లో సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, సి. సి. ఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.





ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్ లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం లో ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి ఖో ఖో పోటీలు



భీమారం నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):

భీమారం మండల కేంద్రం లో ని ప్రభుత్వ పాఠశాల లో జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 04 మంగళవారం రోజున జిల్లా పరిషత్ పీఎం శ్రీ పాఠశాల భీమారం లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు పోటీల ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ చేకూర్తి సరోజన సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చేకూర్తి సరోజన సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడాపోటీలు తమ తల్లీ దండ్రులయిన రాజారెడ్డి రాంబాయి స్మారకార్థం నిర్వహింస్తున్నామని జిల్లా నలుమూలల నుంచి 1800 మంది క్రీడాకారులు మరియు 200 వ్యాయమ అధ్యాపకులు పాల్గొంటున్నారని అందరికి భోజన సౌకర్యం ఉంటుందని, ఈ క్రీడాపోటిల్లో గెలుపొందిన వాళ్ళని జోనల్ స్థాయికి వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్, మరియు ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి పి ఈ టి మారయ్య పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పై ప్రజావాణి లో ఫిర్యాదు



భీమారం నవంబర్ 03 (తెలంగాణ పత్రిక) :

భీమారం మండల కేంద్రం లో సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో మద్దికల్ గ్రామం లో నిరంతరం విద్యుత్ కోతలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టినుకోవడం లేదని సబ్స్టేషన్ కి ఫోన్ చేస్తే కలువడం లేదని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎంపీడీఓ మధుసూదన్ కి పిర్యాదు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు బోర్లాకుంట శంకర్, మండల ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సెగ్గం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంబాల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



తెలంగాణ పత్రిక నవంబర్ 3 దండేపల్లి

దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో ఐకెపి సీసీ సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లోనే వరి ధాన్యాన్ని విక్రయించి గిట్టు బాటు ధర పొందాలని సూచించారు. తాలు తప్ప లేని నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , గోపతి పుష్పలత. పోతరాజుల శ్రీనివాస్. బండే సత్తయ్య . కద్దల లక్ష్మణ్. వల్లంబట్ల శ్రీనివాస్. దాసరి గణపతి .గోపతి స్వామి. శనిగరపు అంజలి బండి రజిత పోతరాజుల చిలుకవ్వ గ్రూపు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,,

# శ్రీ శ్రీ మంచ్య తండ దుప్పలగట్టు బంగారు మైసమ్మ తల్లి మూడవ రోజు జరిగిన నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహొత్సవం

తెలంగాణ పత్రిక నవంబర్ 3

కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి యొక్క తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారిని దర్శించుకున్న మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా నీలా మంజు నాయక్ మరియు మఠంపల్లి మండల SI బాబు గారు మరియు తండా గ్రామ పెద్దలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మంజి నాయక్ గారు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ అభివృద్ధి కు కావాల్సిన నిధులు మంత్రి గారితో చేపిస్తాను అదే విధంగా నవంబర్ 16న జాతరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని తీసుకొస్తాను అని చెప్పడం జరిగింది

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మత్తు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి

-మద్దెపురం రాజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి :( యాదాద్రి)



మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మత్తు పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారంవిడుదల విలేకరుతో ఆయన మాట్లాడుతూ గుండాల -నూనెగూడెం మీదుగా సీతారాంపురం, గుండాల గంగాపురం వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి రాత్రిపూట,వర్షం పడ్డ సమయంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లు గుంతల మయంగా మారాయని అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు.గుండాల మండలంలోని గుంతల మయంగా మారిన రోడ్లపై గుంతలను పూడ్చి ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంచినీటి సరఫరాకు సీసీ రోడ్డు సమస్యలపై కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక :

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంచినీటి సరఫరాకు సీసీ రోడ్డు నిర్మాణాలకు సంబందించి స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డులకు సంబంధించి నిర్మాణం చేపట్టి పూర్తీ చేస్తామని హామీ ఇచ్చారు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, ప్రేమ్ సాగర్, చంద్రశేఖర్, ప్రసాద్, రాజమల్లు, రాజలింగం మరియు కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్‌షిప్ బకాయిలతో ఇబ్బందులు నిరవధిక బంద్‌కు ప్రైవేట్ కాలేజీల మేనేజ్మెంట్‌లు పిలుపు

-ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థుల విద్య దిశా తప్పుతుంది

-మూడు సంవత్సరాలుగా బకాయిలు పెండింగ్- ఆందోళనలో ప్రవేట్ కళాశాల డిగ్రీ విద్యార్థులు



వనపర్తి జిల్లా నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలు నిరవధిక బంద్ కొనసాగుతాయని ప్రైవేటు కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జయరామయ్య ప్రకటించారు. సోమవారం పెబ్బేరు పట్టణంలోని వీరభద్ర డిగ్రీ కాలేజీలో విద్యార్థుల సమక్షంలో ఆయన కాలేజీని ప్రతీకాత్మకంగా బంద్ చేశారు. ఈ సందర్భంగా జయరామయ్య మాట్లాడుతూ – గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల నిర్వహణ తీవ్రంగా దెబ్బతిన్నదన్నారు. “ప్రభుత్వానికి బకాయిలు చెల్లించాలని అడిగితే, విజిలెన్స్ దాడుల పేరుతో మాకు బెదిరింపులు చేస్తున్నారు. ఇది విద్యాసంస్థల పట్ల అన్యాయం,” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీల బంద్ కారణంగా విద్యార్థుల చదువు అర్ధాంతరంగా ఆగిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తక్షణమే బకాయిలు చెల్లించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ వినోద్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో విస్తృతంగా మంత్రి పొంగులేటి ఎన్నికల ప్రచారం

-కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం..

-ప్రభుత్వ అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ గెలుపు నినాదాలు..

-కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..

హైదరాబాద్, నవంబర్ 03, తెలంగాణ పత్రిక:

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. నియోజకవర్గ పరిధిలోని రహ్మత్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మంత్రితో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్లు మల్రెడ్డి రాంరెడ్డి, తాహిర్ బిన్ హుందాన్, టిపిసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి అప్రజాస్వామికం

-తీవ్రంగా ఖండించిన కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 03, తెలంగాణ పత్రిక

భద్రాద్రి జిల్లాలోని ములుగు గూడూరు ప్రాంతం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంపై నమోదైన దాడిని దుర్మార్గమని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ రవి గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, దాడికి పాల్పడ్డ వారిపై తక్షణమే దర్యాప్తు జరిపి కఠిన శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పిలుపునివ్వనట్లు ప్రకటించారు.సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. “జూబ్లీహిల్స్ లో బి ఆర్ ఎస్ పార్టీకి అన్ని సర్వేలూ అనుకూలంగా



వచ్చిన సమయంలో కాంగ్రెస్ గుండాలు అమర్యాదపూర్వక చర్యలు చేపట్టడం అంగీకరించలేమని అన్నారు. పార్టీ కార్యాలయం లో కార్యకర్తలపై దాడులు చేయడం సిగ్గు పరచే సంఘటన అని హక్కుల కోసం, ప్రజల కోసం నిలబడే మా సంకల్పాన్ని ఎలాంటి భౌతిక దాడులు కూడా వంచలేవు” అని చెప్పారు.ఇలాంటి అనవసర దాడులు రాజకీయ పరిణామాలను శాసించలేవని బాధితులను శాసించలేవని గుర్తించి వెంటనే కఠిన చర్యలు తీసుకుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్కే ఆప్రోచ్, వడ్లూరి వేణు, సిరిమల్లె హరీష్, సంపత్, కనకయ్య, రమేష్, నరేష్, రాము తదితరులు ఉన్నారు మరియు సమావేశానికి విశేష హాజరైనారు.

## రైతుల రాస్తారోకో.. రెండు గంటల పాటు నిలిచిపోయిన వాహనాలు







-మొలకలు వచ్చిన ధాన్యాన్ని తహశీల్దార్ కార్యాలయం ఎదుట పోసి నిరసన

నంగునూరు, నవంబర్ 3(తెలంగాణ పత్రిక):

తడిసిన ధాన్యాన్ని వెంటనే కో ఊగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. మొలకెత్తిన ధాన్యాన్ని తహశీల్దార్ కార్యాలయం ఎదుట పోసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు పై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. గంటన్నర పాటు చేపట్టిన రాస్తారోకోతో సోమవారం రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు స్తంభించిపోయాయి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి వచ్చి హామీ ఇచ్చేంత వరకు రహదారిపై నుంచి కదిలేది లేదని రైతులు స్పష్టం చేశారు. రాజగోపాల్ పేట పోలీసులు సర్ది చెప్పినప్పటికీ రైతులు ఆందోళన కొనసాగించారు. సిద్ధిపేట రూరల్ సీ ఐ శ్రీను, రాజగోపాల్ పేట ఎస్సై టి.వివేక్, ఘటన స్థలానికి చేరుకుని నచ్చచెప్పినా రైతులు వినలేదు. సంబంధిత అధికారులు వచ్చి హామీ ఇచ్చేంత వరకు రాస్తారోకో విరమించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. ఓ రైతు క్రిమి సంహారక మందు డబ్బాతో నిరసన తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట మొలకెత్తిన ధాన్యాన్ని పోసి నిరసన వ్యక్తం చేశారు.అంతలోనే అక్కడికి చేరుకున్న తహశీల్దార్ మాధవి రైతులకు నచ్చ చెప్పి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల పట్ల అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఏవో గీతా పై చర్యలు తీసుకొని తక్షణమే సస్పెండ్ చేయాలని తహశీల్దార్ మాధవి కు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కోరుతూ డీ సీ వో వరలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు చెలికాని మల్లేశం, తుమ్మకోలు మహేందర్ రెడ్డి, రేకులపల్లి వెంకట రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు ఆగమాగం అవుతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క అధికారి అటుగా వచ్చి రైతులకు ఎలాంటి హామీ కూడా ఇవ్వలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు సెంటర్ల వద్ద కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తెలిపారు. ప్రభుత్వం 17 శాతం తేమ శాతం వస్తే కొనుగోలు చేస్తామని చెబుతున్నా సెంటర్ ఇంచార్జులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ 13 శాతం వస్తేనే ధాన్యం కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టంపై అధికారులు ఎక్కడా సర్వే చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో కొనుగోలు చేస్తున్న విధంగానే నంగునూరు మండలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వారం రోజులుగా అకాల వర్షాలతో ధాన్యం తడిసి పోయి మొలకలు వస్తున్నాయని అధికారులు తేమ శాతం పేరిట కొనుగోలు చేయలేదం లేదని తహశీల్దార్ మాధవి ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. తేమ శాతం వచ్చినప్పటికీ కొనుగోలు సెంటర్ల ఇంచార్జీలు కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు లేవని ఆరోపించారు. రైతు వేదికకు ఎప్పుడూ తాళం వేసుకుని పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం త్రాగునీరు అందుబాటులో పెట్టడం లేదని తహశీల్దార్ మాధవికి రైతులు చెప్పారు. స్పందించిన తహశీల్దార్ మాధవి మండల కేంద్రంలోని పీ ఏ సీ ఎస్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని కొనుగోలు సెంటర్ల ఇంచార్జీలను ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యం వివరాలు ఉన్నతాధికారులకు నివేదించి రైతులకు తగిన న్యాయం చేస్తామని తహశీల్దార్ మాధవి హామీ ఇచ్చారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

-కోకాపేట్ లోని క్రిన్స్ విల్లాలోని ఆయన నివాసంలో కలిసి సానుభూతి వ్యక్తం..

-తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్..

-మాజీ మంత్రి హరీష్ రావు సోదరుడు మహేష్ తో కలిసి నివాళులు..

-ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తన్నీరు సత్యనారాయణ..

-తన్నీరు సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 03,(తెలంగాణ పత్రిక)

మాజీ మంత్రి హరీష్ రావును శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు



రవీందర్ యాదవ్ పరామర్శించారు. కోకాపేట్ లోని క్రిన్స్ విల్లాలోని ఆయన నివాసంలో కలిసి రవీందర్ యాదవ్ వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఇటీవల తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని వెల్లడించారు. అలాగే హరీష్ రావు సోదరుడు మహేష్ ను సైతం కలిసి సానుభూతిని తెలిపారు..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత రోడ్డు భద్రత: డీసీపీ భాస్కర్

**రామగుండం కమిషనరేట్ ఆధ్వర్యంలో నేడు (నవంబర్ 4) భారీ అవగాహన సదస్సు**

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 3 :

లక్సెట్టిపేట/మంచిర్యాల:రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకమని నొక్కి చెబుతూ, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని లక్సెట్టిపేట పోలీసులు సంయుక్తంగా నేడు (నవంబర్ 4, 2025, మంగళవారం) ఒక విస్తృత స్థాయి 'రోడ్డు భద్రత అవగాహన సదస్సు'ను నిర్వహించనున్నారు. శ్రీనివాస గార్డెన్స్, ఇటిక్యాల, మంచిర్యాల రూరల్, లక్సెట్టిపేట మండలాల ప్రజలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ (IPS) ముఖ్య అతిథిగా పాల్గొని, రోడ్డు భద్రత నియమాలపై దిశానిర్దేశం చేయనున్నారు.




**డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య ప్రసంగ అంశాలు:**

**నిబంధనల ఉల్లంఘనే ప్రధాన కారణం:**

ప్రస్తుతం జరుగుతున్న అధిక శాతం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడమేనని డీసీపీ భాస్కర్ తన ప్రసంగంలో స్పష్టం చేయనున్నారు. "ప్రతి వాహనదారుడు స్వీయ నియంత్రణ పాటించాలి. చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తుంది. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిబంధనలను పాటించాలి" అని ఆయన గట్టిగా సూచించనున్నారు.

**మైనర్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం:**

18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, దీనిపై తల్లిదండ్రులు మరింత బాధ్యత వహించాలని డీసీపీ హెచ్చరించనున్నారు. మైనర్ డ్రైవింగ్ వల్ల తమ పిల్లల ప్రాణాలకే కాక, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని, ఈ నియమాన్ని ఉల్లంఘించే తల్లిదండ్రులు, వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయనున్నారు.

**ప్రాణ రక్షణకు భద్రతా పరికరాలు తప్పనిసరి:**

ప్రమాద సమయాల్లో ప్రాణాలను రక్షించే కీలక సాధనాలుగా హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్‌లను ఆయన ప్రస్తావించనున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్‌ను ధరించాలని, కారు డ్రైవర్లు, ముందు కూర్చున్న ప్రయాణికులు సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని వివరించనున్నారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉదాసీనత వద్దు:**

మద్యం సేవించి వాహనం నడపడం అనేది వ్యక్తిగత మరియు సామాజిక భద్రతకు పెనుముప్పుగా మారుతోందని డీసీపీ భాస్కర్ ఆందోళన వ్యక్తం చేయనున్నారు. ఈ కారణంగానే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై నిరంతరం తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనం నడపరాదని హితవు పలకనున్నారు.

**పోలీసుల చొరవ, సామాజిక బాధ్యత:**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని డీసీపీ ఈ సందర్భంగా నొక్కి చెప్పనున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తీరు, మృతుల వివరాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రజలకు చూపించి, వారిని మరింత అప్రమత్తం చేయనున్నారు.

?పోలీసుల చొరవలో భాగంగా, రవాణా శాఖ సమన్వయంతో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగానే పోలీస్ కళాకారులతో కూడిన ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ తెలియజేయనున్నారు. ఈ ప్రదర్శనలు పాటలు, నాటకాల రూపంలో నిబంధనలను సులభంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తోడ్పడతాయి.

**ఈ సదస్సులో భాగస్వామ్యం:**

నేడు జరగబోయే ఈ అవగాహన సదస్సులో పోలీసులు, రవాణా శాఖ అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, భద్రతా నియమాలపై పూర్తి అవగాహన పొందాలని రామగుండం పోలీస్ కమిషనరేట్ సిబ్బంది కోరుకుంటున్నారు. లక్సెట్టిపేట పోలీసులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 30 వేల రూపాయలు ప్రభుత్వం ప్రకటించాలి







**-తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి**

**-చేతికందిన పంట చేతికి రాకుండా పోయినందుకు కన్నీరు పెట్టుకొని గుండెలు బాదుకున్న రైతాంగం.బి**

**-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

భీమదేవరపల్లి మండల ప్రతినిధి బుగ్గ సుదీర్ కుమార్ నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం మొంథా తుఫాన్ బీభత్సంలో కురిసిన వర్షానికి రైతులు నష్టపోయిన పంటలు అంచనా ప్రకారం 2515 ఎకరాల పంట నష్టం జరిగిందని అంచనా ప్రభుత్వం వేయడం జరిగింది అనేక రకాల పంటలు నష్టం జరిగింది ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవడానికి ఎకరానికి 10వేలు పరిహారం ఇవ్వనట్లుగా గుర్తించారు 10వేలు కాకుండా ప్రతి ఎకరానికి 30వేల రూపాయలు ప్రకటించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఒక ఎకరం పొలం దున్నుట నుండి వరి కోసే వరకు 30 వేలకు పైచిలుకు పెట్టుబడి పెడుతున్నాడు ఒక రైతు ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నామమాత్రంగా పరిహారం అందజేయడం జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలలో ఎక్కువగా హుస్నాబాద్ నియోజకవర్గం, హనుమకొండ ఉమ్మడి జిల్లాలలో విపరీతంగా నష్టం వాటిల్లడం జరిగింది. ప్రభుత్వం తక్షణమే పంట నష్ట సర్వే చేసి రైతులకు 30 వేల రూపాయలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం వర్షానికి దెబ్బతిన్న పిఆర్ ఆర్ అండ్ బి రోడ్లు కల్వర్టులను గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని కోరారు తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు జారీ చేసి రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న వరి ,పత్తి పంటలను అంచనా వేసే విధంగా అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాలకు చేతికందిన పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఏడుస్తూ ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు కాబట్టి ప్రభుత్వం ప్రజల పంట నష్టాలను దృష్టిలో పెట్టుకొని దేశానికి రైతే రాజు రైతు వ్యవసాయం చేయకపోతే మనం అన్నం తినే పరిస్థితి లేదు కాబట్టి రైతును గౌరవిస్తూ వారికి ప్రభుత్వం భరోసానివ్వాలని, నష్టపరిహారం తక్షణమే అందజేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# నా కొడుకు ప్రాణాలు కాపాడండి

**-ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబం**

ముస్తాబాద్ నవంబర్ 03(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడప మాధవి-బాలకృష్ణ దంపతులకు ఒక కొడుకు,ఒక కూతురు ఉన్నారు.కొడుకు విగ్నేష్ మహర్షి స్కూల్ లో 6వ తరగతి చదువుతున్నాడు.విగ్నేష్ కు రెండవసారి లివర్ ఆపరేషన్ ముస్తాబాద్ లోని పీపుల్స్ ఆసుపత్రిలో బుధవారం రాత్రి జరగనుంది.ఈ కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్థిక సహాయం కోసం తల్లి మాధవి దాతలను కోరుతున్నారు.బాలకృష్ణ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు కాగా ఐడియా కంపెనీలో సిమ్స్ సేల్స్ చేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు.రెక్కాడితే డొక్కాడని కుటుంబం మరియు ఉండడానికి ఇల్లు కూడా లేదు.ఈ క్రమంలో కొడుకు విగ్నేష్ కు 3 సంవత్సరాల వయసులో లివర్ వ్యాధి సోకడంతో అప్పుడు వైద్యం కోసం



లివర్ సర్జరీకి దాదాపు 8 లక్షల వరకు అప్పులు చేసి సర్జరీ చేయించారు.మళ్లీ కొన్ని నెలల నుండి విగ్నేష్ అనారోగ్యానికి గురికాగా మళ్లీ వైద్యులు లివర్ ఆపరేషన్ చేయాలని సూచించారు.ఆపరేషన్ కు 3 లక్షల పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అప్పుడు జరిగిన సర్జరీకి తెచ్చిన అప్పులే ఇంకా 5 లక్షలు ఉందని తల్లి మాధవి రోదిస్తూ తెలిపింది.విగ్నేష్ అనారోగ్యానికి గురికాక ముందు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో అప్పులు చేసి ఇల్లు కట్టుకోవడం జరిగిందని బ్రతకడానికి కష్టంగా ఉండగా సొంత ఇంటి కల నిజమైందని సెల్ ఫోన్ సిమ్ లు అమ్ముతూ హోమ్ లోన్,ఈఎంఐ లు కట్టుకుంటున్నామని తెలిపారు.ఈ క్రమంలో విగ్నేష్ కు మళ్ళీ లివర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చు లేక ఈ దంపతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ కొడుకు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని దాతలను ఈ దంపతులు వేడుకుంటున్నారు.మాధవి ఫోన్ పే నెంబర్ (9133934308) కి దాతలు సహాయం చేయగలరని,నేరుగా అయినా దాతలు సహాయం అందించాలని కోరుతున్నారు.

# 'బీజేపీని బలోపేతం చేసేందుకు నూతన కమిటీ'

సదాశివనగర్, నవంబర్3(తెలంగాణ పత్రిక):

స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీని బలోపేతం చేసేందుకు నూతన మండల కమిటీ ఎన్నుకున్నామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి అన్నారు.సోమవారం సదాశివనగర్ మండలం గుడాడిరెడ్డి కల్యాణవేదికలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్ రావు ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షులుగా నిమ్మలబోయిన గంగాధర్,టౌన్ ఐటి సెల్ నరేందర్ ను ఎన్నుకోని



వారిని వారిని సన్మానం చేసి పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయలన్నారు.ప్రతి బూతులో కార్యకర్తలను పటిష్టంగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల గంగారెడ్డి,జిల్లా కౌన్సిల్ నెంబర్ పొలబోయిన సాయిలు,మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు,తిరుమల చక్రధర్ గౌడ్,గంగాధర్ రావు,మోహన్ రాజ్,మండల ఉపాధ్యక్షులు ఏనుగు జైపాల్ రెడ్డి,బూత్ అధ్యక్షులు ధర్మరెడ్డి,నవీన్,మహేష్,నారాయణ,వివిధ పదాధికారులు,సీనియర్ నాయకులు,టౌన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుప్పల గట్టు జాతరకు మంత్రి ఉత్తమ్ కృషి మరువలేనిది



మఠంపల్లి, నవంబర్ 4(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండాలోని దుప్పల గట్టు పై వెలసిన శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం జరిగి మూడురోజులు పూర్తి కావస్తునందున్న సోమవారం మఠంపల్లి ఎస్ ఐ పెద్దపంగు బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్ అమ్మ వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాలోతు నాగ నాయక్, తులసి నాయక్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం పట్టుబడిన వ్యక్తులకు పది రోజులు జైలు శిక్ష

గొల్లపల్లి నవంబర్ 03తెలంగాణ పత్రిక




గొల్లపల్లి కేంద్రంలోని ఎస్ఐ, కృష్ణా సాగర్ రెడ్డి వాహనాలు తనిఖీలు చేపట్టగా ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించిన వారిని జగిత్యాల కోర్ట్ లో ప్రవేశపెట్టగా స్పెషల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ II క్లాస్ 10 రోజుల జైలు శిక్ష విధించా రు. ఈ సందర్భంగా గొల్లపల్లి ఎస్ఐ ,మాట్లాడుతూ వాహనదారులు ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచిస్తూ, హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నియమాలను పాటించాలనీ ఎస్ఐ, కృష్ణా సాగర్ రెడ్డి తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో

**-ఎర్రగడ్డ డివిజన్లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 3తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ రామంతపూర్ కాంగ్రెస్ నాయకులుగరిక సుధాకర్. ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్లో హేమావతి కాలనీలో. ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో గరిక సుధాకర్.. ఏరువ అశోక్. బండ దినేష్ గడ్డం కిరణ్.j ధనుష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి పట్ల నివాళులు అర్పించిన

**-మెదక్ జిల్లా బి ఆర్ఎస్ నాయకులు**



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,02 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు ఇటీవల మృతి చెందిన బి ఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి చెందిన విషయం తెలిసిందే , వారికి నివాళులు అర్పించడానికి బి ఆర్ ఎస్ నేతలు మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, శాకారం శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ అరికల వెంకటేశం హరీష్ రావు స్వగృహంలో నివాళులర్పించారు.

## పి.వి. రంగారావు గురుకులంలో చర్చ సమావేశం



నవంబర్3(తెలంగాణ పత్రిక):

విద్యార్థి ఆత్మహత్య సంఘటన నేపథ్యంలో చర్చ సమావేశం జరిగింది. వైద్య, విద్య, పోలీస్ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి డిఎంహెచ్ఓ ఎంఈఓ ఎంఈఓ సునీత ఎస్పై దివ్య సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ , ఎన్జిఓ డైరెక్టర్ డాక్టర్ ఆచార్య , అలాగే డాక్టర్ రహ్మాన్ మరియు డాక్టర్ రూబీనా హాజరయ్యారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ స్థైర్యం పై చర్చలు జరిగాయి. విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, మానసిక మద్దతు అందించారు. ఈ సంయుక్త ప్రయత్నం ద్వారా గురుకుల విద్యార్థులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి ఏ ఎం ఓ బాలయ్య



సంగారెడ్డి నవంబర్ 03 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన సమగ్ర శిక్ష ఏ ఎం ఓ బాలయ్య తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షరాలు, గణితాలు, వంటివి అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని పొగడ్బందీగా అమలు చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థుల అభ్యాసన స్థాయిని మెరుగుపరచడం ఈ సూచనల ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. చిన్నతనం నుంచి నేర్చుకున్న విద్యనే తొలి మెట్టని ఈ యొక్క మెట్టు ఎక్కినట్లయితే ప్రతి ఒక్క మెట్టు అలకగా ఉంటుందని ఆయన ఉద్దేశం. ప్రతి ఒక్క విద్యార్థికి అర్థమయ్యేలా గణితాలు మరియు అక్షరాలు వంటి ఇంగ్లీష్ పదాలు, తొలి మెట్టుకు ప్రాధాన్యతగా ఉంటాయని అలాంటప్పుడు విద్యార్థులకు అక్షరాలు అర్థమయ్యేలా బోధించి ఉపాధ్యాయులు మెరుగుపరుచుకునేలా చూడాలని ఆయన సూచించారు.

## జాతీయ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన మద్దిశెట్టి




సత్తుపల్లి, నవంబర్ 03 (తెలంగాణ పత్రిక)

ఎన్సిపి పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మద్దిశెట్టి సామేలు తమిళనాడులోని పార్టీ కార్యాలయంలో జాతీయ నాయకులను మర్యాదపూర్వకంగా కలుసుకొని పార్టీ విజయం కోసం వ్యూహాత్మకమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలి మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జరగబోయే ఎన్సిపి పార్టీ మీటింగ్ గురించి సుదీర్ఘంగా చర్చించారు, జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్సిపి,ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ పార్టీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది, గత రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పార్టీ నాయకత్వంతో చర్చలు జరుపుతున్న మద్దిశెట్టి సామేలు, నాలి మధుసూదన్ యాదవ్ బృందం చర్చలు సఫలీకృతమయ్యాయి అని తెలిపారు,ఈ కార్యక్రమంలో నాలి మధుసూదన్ యాదవ్,పల్లగాని శ్రీనివాసరావు,మేకా శివకుమార్,పిల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు, మద్దిశెట్టి సామేలు, ఎన్సిపి పార్టీ ఎన్డీఏ కూటమి ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ.

## భార్యను చంపిన భర్తకు యావజీవ కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించిన

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు .
-కఠిన శిక్షణ వల్ల నేరాల శాతం దగ్గ ముఖం పడతాయి.
-9 మంది సాక్షుల విచారణ
-8 నెలలో విచారణ పూర్తి చేసి నేరస్తునికి శిక్ష విధించి సరైన సమయంలో న్యాయస్థానం ద్వారా న్యాయం నిరూపణ.
-పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

నవంబర్3(తెలంగాణ పత్రిక):

నార్నూర్ మండలం భీమ్ పూర్ కొలం గూడా గ్రామము లోని నిందితుడు ఆత్రం మారుతి (36 ) తేది 04.02.25 అర్ధ రాత్రి 11:30 గంటలకు ముద్దాయి ఆత్రం మారుతి తన భార్య అయినా బాధితురాలు ఆత్రం రుక్కు బాయి (26) తో తరుచు నీకు ఎవరితోనో అక్రమ సంబంధం



ఉన్నది అంటూ ఆమె తో గొడవ పడేవాడు, ఆరోజు బాధితురాలిని కింద పడేసి బండ రాయి తో తల పై, ఛాతి పై కొట్టి చంపి నాడు, చంపే సమయములో ఆమె కేకలు వేయడం వల్ల చుట్టూ పక్కవాళ్లు అక్కడికి రావడం గమనించడంతో, ముద్దాయి పారిపోయి నాడు. తదుపరి బాధితురాలి సోదరుడు సిడాం గంగారం ఫిర్యాదు మేరకు అప్పటి నార్నూర్ సీఐ రహీం పాషా ఫిర్యాదును స్వీకరించి క్రైమ్ నెంబర్ 14/2025 u/sec 103 BNS (302 IPC) కింద కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు జరిపి, కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్రస్తుత లైసెన్ ఆఫీసర్ ఎం. గంగాషింగ్ మరియు కోర్టు డ్యూటీ అధికారి జాదవ్ శ్రీనివాస్ లు 9 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా పిపి శ్రీ. A. A రహీం గారు నేరాన్ని రుజువు చేయించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు గారు తీర్పును వెలువరిస్తూ ముద్దాయికి (జీవిత ఖైదు, LIFE) యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు రూ. 1000 జరిమానా విధించడం జరిగింది అని కోర్టు లైసెన్ అధికారి ఎం. గంగాసింగ్ గారు తెలిపారు. నిందితుడికి శిక్ష పడడంలో పోలీసు యంత్రాంగం కృషిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ.పీ.ఎస్. గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## స్విమ్మింగ్ పూల్‌లో దారుణం - ఇద్దరు బాలికల మృతి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 3 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ పరిధిలోని అర్బన్ రైజ్ "స్ప్రింగ్ ఈస్ ఇన్ ది ఎయిర్" కమ్యూనిటీలో విషాద ఘటన చోటుచేసుకుంది. అక్టోబర్ 2న సాయంత్రం 5 గంటల సమయంలో నివాసితులైన శరగడం షణ్ముఖ కుమార్ కుమార్తె ప్రజ్ఞ (9), విజయ్ రెడ్డి కుమార్తె ఆద్విక రెడ్డి (8) స్విమ్మింగ్ పూల్‌లో ఈతకు వెళ్లగా నీటిలో మునిగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. వారిలో ప్రజ్ఞను వెంటనే మియాపూర్ లోని లోటస్ హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11:03 గంటలకు మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. అద్విక రెడ్డిని కొండాపూర్ హొలిస్టిక్ హాస్పిటల్‌కు తరలించగా, ఆమె



కూడా నవంబర్ 3వ తేదీ తెల్లవారుజామున 2 గంటల సమయంలో మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. అర్బన్ రైజ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ వారు ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు తల్లిదండ్రులు



ఆరోపించారు. ఈ ఘటనపై అమీన్పూర్ సిఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## అధిక వర్షాలతో కలిగిన నష్టాన్ని అంచనా వేయండి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి,నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ నిర్మాణాల శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో కురిసిన అధిక వర్షానికి దెబ్బతిన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి లో లెవెల్ వంతెనలు, కల్వర్టులు, రోడ్ల శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అదేవిధంగా అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపాలిటీలో వివిధ నిర్మాణాల మరమ్మత్తుల కొరకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ధాన్యం కోసిన వెంటనే నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్ణీత తేమశాతం వచ్చేవరకు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుతున్నారని కానీ అకాల వర్షాలు సంభవించినప్పుడు ఆ ధాన్యం తడిసిపోవడం జరుగుతుంది. కాబట్టి రైతులు ధాన్యం కోసం వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రాకుండా నిర్ణీత తేమశాతం వచ్చేవరకు



ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా వ్యవసాయ మరియు ఇతర అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ..

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 3 తెలంగాణ పత్రిక

త్వరలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల పటాన్చెరులో జరిగిన ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలురు బాలికల కబడ్డీ, అండర్ 17 బాలుర వాలీబాల్ పోటీలలో విజేతలు ఆదరించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు, కోచ్ లకు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్ సూట్లను ఆయన పంపిణీ చేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు రవాణా భత్యం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో పటాన్చెరు పట్టణంలో వివిధ క్రీడల్లో జాతీయస్థాయి పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ



మెరుగైన ప్రదర్శన అందించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, సిఐలు వినాయక రెడ్డి, లాలు నాయక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వర్ రావు నాయక్, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎమ్మార్వోకు వినతి

యాచారం నవంబర్ 03 (తెలంగాణ పత్రిక ):-

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై వెంటనే ఆమోదం తెలపాలని సీనియర్ అడ్వకేట్ ముక్తాల యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి కమిటీ పిలుపుమేరకు బిసి,ఎస్సి,ఎస్టి జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం యాచారం తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి 42 శాతం రిజర్వేషన్ సాధనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్స్ అమలు స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్స్ సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటంలా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రి,రాష్ట్రపతిని కలిసి బీసీ రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అడ్వకేట్ ఆకుల బిక్షపతి,దార




చెన్నయ్య,గణేష్,బుగ్గరాములు,బిక్షపతి,పాండారి,గోర టి వెంకటేష్,నక్క మహేందర్,ముచ్చర్ల యాదగిరి,శ్రీనివాస్,తెలగమల్ల ప్రవీణ్,పంది జయరాజ్,సైతాన్ బాలరాజ్,జెఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తో 55 శాతం పంటలకు నష్టం

-కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇష్టా రీతిగా వ్యవహరించ వద్దు
-రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది
-టీ పీ సీ సీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, నవంబర్ 3(తెలంగాణ పత్రిక):

మొంథా తుఫాన్ ప్రభావంతో సుమారు 55 శాతం మేర పంట నష్టం వాటిల్లి రైతులకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చిందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి విచారం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తుఫాన్ వల్ల పాడైన పంటలను పరిశీలించారు. సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు ప్రభుత్వం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని రైతులకు హామీ ఇచ్చారు. పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు సమగ్రంగా సర్వే చేసి ప్రభుత్వానికి



పంపిస్తారని తెలిపారు. ఏ రైతు కూడా ఆందోళన చెందవద్దని రైతులకు భరోసా కల్పించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగానే నేడు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. కొనుగోలు సెంటర్ల నిర్వాహకుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం సరైంది కాదని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ కొనుగోలు సెంటర్ల ఇంచార్జీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు కొందరు రాజకీయ నాయకులతో కుమ్మక్కై కావాలని రైతుల పై రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రైతులపై రాజకీయాలు మానుకుని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని కొనుగోలు సెంటర్ల నిర్వాహకులకు హెచ్చరించారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాగుల కృష్ణ, యాదగిరి, వెంకట్ రెడ్డి, జంగిడి శీను, నాగరాజు, కనకయ్య, కిషన్, శీను, పంగ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# అతివలకు ఆదిలాబాద్ షీ టీం అండ

-హాట్స్పాట్ లలో ఆకస్మిక తనిఖీలు
-గత నెలలో రెండు బాల్యవివాహాల నిలిపివేత.
-పాఠశాల, కళాశాల విద్యార్థినిలకు సైబర్ క్రైమ్, మహిళల వేధింపులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు.
-గత నెలలో 35 కళాశాలల, 9 గ్రామాలు సందర్శన
-మహిళలు ఎలాంటి అత్యవసర పరిస్థితిలోనైనా డయల్ 100 లేదా 8712659953 నెంబర్ కి సంప్రదించవచ్చు.
-జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాల నిర్వహణ
-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

నవంబర్ 3(తెలంగాణ పత్రిక):

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం 24 గంటలు సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు ఒక ప్రకటన విడుదల చేస్తూ గత నెలలో జిల్లా వ్యాప్తంగా 26 ఫిర్యాదులు అందగా అందులో 12 కౌన్సిలింగ్ కార్యక్రమాల ద్వారా మహిళలకు సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 35 కళాశాలలను పాఠశాలలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు



బాల్య వివాహాలు మరియు సైబర్ క్రైమ్ ద్వారా మోసపోతున్న సంఘటనలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా 101 హాట్స్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ మహిళల వేధింపులను అరికట్టడానికి తమ వంతు పాత్ర ను ఆదిలాబాద్ షీ టీమ్ బృందం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాట్స్పాట్ లో తనకి సందర్భంగా 19 రెడ్ హ్యాండెడ్ వ్యక్తులను పట్టుకొని కౌన్సెలింగ్ ద్వారా పెట్టి కేసుల ద్వారా అరికట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో షీ టీం పై నమ్మకంతో బాధితులు స్వయంగా సమాచారం అందిస్తూ ఉండడంతో రెండు బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఒక ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా షీ టీం బృందావన సభ్యులకు అతివల మోసపోతున్న మరియు బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించకుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా షీ టీం బృందం ఆదిలాబాద్ జిల్లా నందు 24 గంటలు సేవలందిస్తుందని దీనికి తోడు జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైందని తెలిపారు. షీ టీం బృందాన్ని సంప్రదించాలంటే డయల్ 100 లేదా 8712659953 నంబర్కు సంప్రదించవచ్చని తెలిపారు. మహిళలకు జరుగుతున్న నేరాలపై అఘాయిత్యాలపై దోపిడీలపై ప్రత్యేకంగా జిల్లా షీ టీమ్ బృందం అందుబాటులో ఉంటుందని వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అవగాహనతో ఉండాలని, సోషల్ మీడియా లో ఉన్న వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు చేరకుండా నూతన పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. షీ టీం బృంద సభ్యులు బి సుశీల, వాణిశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు...

-నకిలీ విత్తనాలతో నష్టం వచ్చిందని రాములతండా, చిర్రకుంట గ్రామల రైతులు ఫిర్యాదు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహాబూబబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో, వరి పంట తాలు రావడంతో వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు పోనుగోడు, రాములు తండ, చిర్రకుంట తండాల బాధిత రైతులు నకిలీ విత్తనాల ఇచ్చి మోసం చేశారని, గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై వ్యవసాయ



శాఖ అధికారి, జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన కృషి విజ్ఞాన మల్యాల వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు, డాక్టర్ దిలీప్, క్రాంతి లు పొనుగోడు, రాములు తండా, చిర్రకుంట తండ గ్రామాల ఉన్న వరిపంట పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. వరి పంట ను పూర్తిగా పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ.. హైదరాబాద్కు నివేదికను అందజేసి, ఈ సీడ్స్ పై పరిశోధన చేసి రైతుకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహయ సంచాలకులు మురళి, గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తో పాటు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ జన్మదిన వేడుకలు

-బిజెపి పార్టీ నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు

కోదాడ : నవంబర్ 02 (తెలంగాణ పత్రిక)

కోదాడలో బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన అంజి యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం తమ నివాసంలో తన సోదరుడు బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు పార్టీ నాయకులు స్థానిక మిత్రులు, యువకులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు మాట్లాడుతూ. రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన పార్టీ కార్యకర్తలకు,



నాయకులకు యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు



చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం, కటుకోజు నాగేంద్రచారి, వంగాల పిచ్చయ్య, నల్లా నాగేశ్వరరావు, గజ్జి రామమూర్తి, సుంకర లింగారెడ్డి, మారుతి కొండయ్య, భాగ్యరాజ్, సాయి, వెంకట్, రమేష్ తదితరులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# కీ.శే.సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకురాలు

ముస్తాబాద్ నవంబర్ 03(తెలంగాణ పత్రిక)

మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావు తండ్రి కీ.శే. సత్యనారాయణ రావు ఇటీవలే స్వర్గస్థులయ్యారు.వారి చిత్రపటానికి ముస్తాబాద్ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి,అనిత రెడ్డి,షేకర భేగాం,నిర్మల శర్మ,సంగీత,అర్చన తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో

-పరికపల్లి శ్రీను



నవంబర్ 3 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ద మునగాల గ్రామ మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో 158వ డివిజన్ లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని బిఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం తప్పదని యువకుడు ఉత్సాహవంతుడు ప్రజల్లో అందరితో మమేకమై ఏ ఇంటికి పోయిన రేవంత్ రెడ్డి నాయకత్వంలో అత్యంత మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవబోతున్నాడని ప్రజలు ఆకాంక్షించారు.

# నేలకొండపల్లి మండలంలో వివిధ గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబలకు మంత్రి పొంగులేటి ఆర్థిక సహాయం అందిచడం జరుగుతుంది

మఠంపల్లి, నవంబర్ 4(తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోనివివిధ గ్రామాలలో 01.10.2025 నుండి 31.10.2025 వరకు ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబలకు పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం ను మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సూచనలతో వారి కుటుంబాలకు అందిచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల చైర్మన్ లు, డైరెక్టర్ లు మాజీ ప్రజా ప్రతినిధులు పొంగులేటి శ్రీనన్న అభిమానులు పాల్గొనగలరని నేల కొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు స్వామి తెలిపారు.

# షామీర్ పేట పోలీస్ స్టేషన్ లో గూడూరు కు చెందిన వ్యక్తి

-గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. గిరిధర్ రెడ్డి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబరు 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి షామీర్పేట, హైదరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఉన్నాడు. అతని వివరాలు అడగగా తాను గూడూరు గ్రామానికి చెందిన వ్యక్తిని అని, తన పేరు యాటల శ్రీకాంత్, తండ్రి స్వాములు అని సమాచారం ఇచ్చాడని, ఇతని వివరాలు ఎవరికైనా తెలిసి ఉంటే, పోలీస్ స్టేషన్ గూడూరు కి వచ్చి పూర్తి సమాచారం ఇవ్వాలని, స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

# సోమాజిగూడ కేటీఆర్ రోడ్ షో కు సమీక్ష సమావేశం

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక

సోమాజిగూడ డివిజన్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కే టీ ర్ బి ఆర్ ఎస్ ) నవంబర్ 4వ తేదీ రోడ్షో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం సోమాజిగూడ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశంలో రోడ్షో రూట్మ్యాప్, ప్రజా సమీకరణ, ప్రచార కార్యక్రమాలు, వాలంటీర్ల సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి, ప్రజల భారీ హాజరుతో ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని నిర్ణయించాము.ఈ సమీక్ష సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అలాగే లీగల్ సెల్ ఇంఛార్జి దీప్తి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## పాల్వంచ మండల మాజీ ఉపాధ్యక్షుడు, నీరుడు నర్సింహారావు దశదినకర్మల్లో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల మాజీ ఉపాధ్యక్షుడు, నీరుడు నరసింహారావు,అనారోగ్యంతో ఇటీవల మరణించారు.సోమవారం పాల్వంచ మండలం పరిధి పుల్లయిగూడెం, లోని ఆయన స్వగృహంలో జరిగిన దశదినకర్మల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని సంతాపం తెలిపారు.ఆయన కుమారుడు నీరుడు రామకృష్ణ, తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నీరుడు రామకృష్ణ, నీరుడు రఘు, పిట్టల రాము, ఆవుల మధు మార్గం అంకయ్య,శెట్టిపల్లి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో జిల్లాకి కాంస్య పతకం

-అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 1-2 వ తారీకులలో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ కాంపిటీషన్ నందు మాస్టర్స్ విభాగం లో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం వాసి బండారి నాగేశ్వరావు కాంస్య పతకం సాధించడం జరిగింది.నాగేశ్వరావుని కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు మరియు సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించిన

-కొత్తగూడెం శాసన సభ్యులు, మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు..



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలోని, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, ప్రారంభించి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం పాలనలో, మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని, నిర్వీరంగ కొనసాగిస్తున్న, పాలకులకు అధ్యాపకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న,నల్లా సురేష్ రెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సంజీవరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ జంట ఆత్మహత్య...

– లోకేశ్వరం మండలం వట్టోలి గ్రామంలో విషాదం

లోకేశ్వరం నవంబర్ 3 ( తెలంగాణ పత్రిక):



రెండు రోజుల వ్యవధిలోనే ప్రేమజంట ఆత్మహత్య చేసుకోవడంతో లోకేశ్వరం మండలం వట్టోలి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వట్టోలి గ్రామానికి చెందిన బండోల్ల నరేష్(22), భూంపల్లి అఖిల(21) గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరి మధ్య స్వల్ప గొడవ జరగడంతో ఆదివారం సాయంత్రం అఖిల గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో అఖిల మృతికి కారణమైన నరేష్ పై మృతురాలి తల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగింది. ఈ క్రమంలోనే తన ప్రేయసి అఖిల మృతితో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రియుడు నరేష్ కూడా ఆదివారం బ్రహ్మేశ్వర్ సమీపంలోని గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం అతని మృతదేహం లభ్యమైంది.ఈ ఘటనపై ఇరు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అశోక్ తెలిపారు.



## గోవిందా గోవిందా... ఆడపిల్లల స్కూల్ భూమిపై కబ్జా - ఖమ్మం ప్రజల్లో ఆగ్రహం!

-విద్య కోసం దానం చేసిన స్థలం ఇప్పుడు నిర్లక్ష్యపు మోనుమెంటుగా మారిందా..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం, నవంబర్ 3:

ఖమ్మం నగరంలోని సుందర టాకీస్ రోడ్డులో ఉన్న పాత రోడ్డులో గర్ల్స్ స్కూల్, ఇప్పుడు చరిత్రలో మిగిలిపోయిన బాధాకర గాథగా నిలిచింది. సుమారు ఎనభై సంవత్సరాల క్రితం, ఓ వైశ్య దాత ఆడపిల్లల విద్యాభివృద్ధి కోసం తన సొంత 800 గజాల స్థలాన్ని సమాజానికి అంకితం చేశారు. ఆ దాతృత్వంతో ఏర్పడిన గర్ల్స్ స్కూల్ ద్వారా వందలాది ఆడబిడ్డలు విద్యా ప్రగతి సాధించి ఉన్నత స్థాయిలకు ఎదిగారు. స్కూల్ నడుస్తుండగానే కూల్చివేత కాలక్రమేణా ఆ ప్రాంతంలో భూమి విలువలు పెరిగిపోవడంతో కొందరు ప్రభావశీల వ్యాపార వర్గాలు ఆ విద్యా స్థలంపై కన్నేశారు. ఒక సెలవు రోజు స్కూల్ మూసివేసిన సమయంలోనే భవనాన్ని అకస్మాత్తుగా నేలమట్టం చేశారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఆగ్రహంతో రోడ్లపైకి దిగారు. విషయం అప్పటి రాష్ట్ర అధికారుల దృష్టికి చేరినా, కొంతకాలం తర్వాత కేసు మసకబారిపోయింది. పవిత్ర స్థలం



నిర్జనంగా – బాధ్యులు సంపన్నులు ఆ స్థలంలో ఒక్క అంగుళం అభివృద్ధి జరగకపోయినా, ఆ కూల్చివేతలో పాత్ర వహించిన వ్యక్తులు మాత్రం ఇప్పుడు బాగా ఎదిగారు. వాళ్ల వ్యాపారాలు విస్తరించి, నగరంలో కొత్త కొత్త ప్రాజెక్టులు, బిల్డింగులు, షాపులు నెలకొన్నాయి. అయితే స్కూల్ స్థలం మాత్రం ఇంతవరకు ఖాళీగానే, చెత్తకుప్పగా మారి ఉంది. "దాత ఇచ్చిన స్థలాన్ని వాడుకోకుండా వదిలేయడం దానానికి ద్రోహం," అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల డిమాండ్ ప్రభుత్వం ఆ స్థలాన్ని తిరిగి విద్యా ప్రయోజనాలకు వినియోగించాలి. గర్ల్స్ స్కూల్‌ను అదే ప్రాంగణంలో పునర్నిర్మించాలి. అప్పటి బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.



ధర్మానికి పరీక్ష – దాతృత్వానికి ద్రోహం ఎనభై ఏళ్ల క్రితం ఆ వైశ్య దాత ఆడపిల్లల విద్యా భవిష్యత్తు కోసం చేసిన త్యాగం, ఇప్పుడు మౌనంగా కుప్పకూలిపోయింది. లోభం, అధికారం, నిర్లక్ష్యం అనే మూడింటి ముసుగులో ఒక పవిత్ర విద్యా స్థలం చీకటిలో మునిగిపోయింది. ఖమ్మం ప్రజలు ఒక్కసారిగా ప్రశ్నిస్తున్నారు, ఆడపిల్లల విద్య కోసం ఇచ్చిన స్థలం ఇంత నిర్లక్ష్యానికి గురవ్వడం న్యాయమా? ప్రజల డిమాండ్ స్పష్టం –"ప్రభుత్వం కళ్లు తెరచి ఆ స్థలాన్ని తిరిగి విద్యా స్థలంగా మలచాలి – అదే ఆ దాతకు నిజమైన నివాళి."

## పత్తి, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ







-చైర్మన్ గోపిక-జితేందర్ రెడ్డి

వెల్గటూర్ నవంబర్ 03(తెలంగాణ పత్రిక)

ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాల్లో పత్తి , వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మెన్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, పలువురు అధికారులు, నాయకులతో ప్రారంభించారు. వెల్గటూర్ ఉమ్మడి మండలంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్తి , వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున ప్రారంభించారు . కొత్తపేట గ్రామం, శాతవాహన జిన్నింగ్ %డ% ప్రెస్సింగ్ మిల్ లో పత్తి కొనుగోలు కేంద్రం , గుల్లకోట , చర్లపల్లి , జగదేవ్ పేట , కొండాపూర్ , ఎండపల్లి , అంబారిపేట , శాఖాపూర్ , మొక్కాట్రావ్ పేట , ముత్తునూరు, చెగ్యాం గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి , అధికారులు , నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు గూడ రామ్ రెడ్డి , గోలి రత్నాకర్ , మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, గంద్ర రామ్మోహన్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ తిరుపతి, అనుమాల మంజుల, గుండాటి సందీప్ రెడ్డి ,జూపాక ప్రవీణ్, పోలోజు శ్రీనివాస్ , ఎండీ. అభి, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి , లింగారెడ్డి , మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి , గొల్లపెల్లి మల్లేశం , రాజిరెడ్డి, కూస లక్ష్మణ్, భూసరపు భూమయ్య, బోడకుంటి రాజయ్య , సాయి , సంతోష్ , కస్తూరి హరి , సత్యం గౌడ్ , సురేష్ , మహిపాల్ రెడ్డి , లక్ష్మణ్, గంగాధర్ , కొమురయ్య, ప్రవీణ్, హరీష్ , బీసగోని మల్లేశం , మేడి మల్లేశం , రవి , కాంగ్రెస్ నాయకులు , మండల స్థాయి , గ్రామ స్థాయి అధికారులు, కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత ప్రయాణానికై వాహనదారులు కృషి చేయాలి : సిఐ రామకృష్ణారెడ్డి

మునగాల – ప్రతినిధి, నవంబర్ 3, తెలంగాణ పత్రిక

రోడ్డు భద్రత చర్యల్ని, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, రోడ్డుపై ప్రయాణం చేసే ప్రతి ఒక్క వాహనదారుడు మరియు ప్రయాణికుడు విధిగా పోలీస్ శాఖ సూచించిన ట్రాఫిక్ నియమ నిబంధనలను మరియు రోడ్డు భద్రత చర్యల్ని పాటించాలని తద్వారా తమతో పాటు తోటి ప్రయాణికులు, వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా తమ ఇంటికి చేరుతారని ఆయన అన్నారు, మండల పరిధిలోని జాతీయ రహదారిపై ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో వాహనదారుల అతివేగం మరియు నిర్లక్ష్యం మూలాన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ ప్రమాదంలో ప్రాణ



నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగి ప్రమాద బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన తెలిపారు, కావున రహదారిపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు వ్యక్తిగత బాధ్యతగా పోలీస్ శాఖ సూచనలను తప్పక పాటించాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు మరియు ఇతర వాహనాల్లో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదని, ఆటోలు మరియుఇతర వాహనాల్లో పరిమితికి మించి ఎక్కించుకోవద్దని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, సౌండ్ బాక్సులు భారీ శబ్దం చేసే లౌడ్ స్పీకర్లు వినియోగిస్తూ పాటలు వింటూవాటి మోజులో పడి ప్రయాణం చేయవద్దని, మద్యం తాగి వాహనాలు నడపడం మైనర్లకు వాహనాలు ఇవ్వడం, చేయరాదని, ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండి, తమ యొక్క వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వేగ నియంత్రణ పాటిస్తూ సురక్షితమైన ప్రయాణంతో గమ్యం చేరేలా వ్యక్తిగత బాధ్యత వహించాలని ఆయన సూచించారు, ఈ సందర్భంగా మండల పరిధిలోని జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ (ప్రమాద స్థలాలు) అయిన మాధవరం, మొద్దుల చెరువు, తాడువాయి, మునగాల, ముకుందాపురం, ఆకుపాముల, గ్రామాల ప్రజలతో రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మరియు పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, వివిధ గ్రామాల వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులు గాడిదలట.. కోనాపూర్ గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఏపీ ఓ కృష్ణవేణి

తెలంగాణ పత్రిక/ కొల్చారం:

కోనాపూర్ గ్రామస్తులు గాడిదలు..వాటిని మేపడానికే గ్రామానికి వచ్చా అంటూ కొల్చారం ఎంపీ ఓ కృష్ణవేణి గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోమవారం కొల్చారం మండలం కోనాపూర్లో జరిగింది. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామంలో పారిశుద్ధ్య సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శి గ్రామానికి రావడం లేదు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు పని చేయడం లేదు. దీంతో గ్రామంలో మురుగు కాలువలు చెత్తతో నిండుకపోయి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తూ ఇండ్లలోకి మురుగునీరు వస్తుంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామంలో పారిశుద్ధ్య సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించకపోవడంతో సోమవారం గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారువిషయం తెలిసిన ఎంపీడీవో రఫిక్



ఉనిస్సా బేగం గ్రామానికి వెళ్లి సమస్య తెలుసుకోవాలని సమస్య పరిష్కరించాలని ఎంపీఓ కృష్ణవేణి ఆదేశించారు. దీంతో గ్రామానికి ఎంపీఓ కృష్ణవేణి వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలు అయింది అప్పటికి పంచాయతీ కార్యాలయాన్ని సిబ్బంది కానీ పంచాయతీ సెక్రటరీ గానీ తెరవలేదు. పంచాయతీ కార్యదర్శి మహేష్ గ్రామస్తులకు గాని అధికారులకు గాని ఫోన్లో అందుబాటులో లేదు. ఎవరికి అందుబాటులో లేని సెక్రటరీ తో ఎలా పని చేయిస్తారని గ్రామస్తులు ఎంపీ ఓను నిలదీయడంతో గ్రామస్తులపై ఎంపీ ఓ కృష్ణవేణి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు గాడిదలు వాటిని వేపడానికి నేను గ్రామానికి వచ్చా అని గ్రామస్తులపై ఎంపీఓ ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామస్తులు ఎంపీఓపై తిరగబడ్డారు.దీంతో సంగాయిపేట తుక్కాపూర్ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులు సదాశివుడు ప్రశాంత్ లు జోక్యం చేసుకొని గ్రామస్తులను శాంతింప చేశారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. వారం రోజుల్లో గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కారమయ్యేలా చూడన ట్లు గ్రామస్తులకు అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఎంపీఓ కృష్ణవేణి పంచాయతీ సంగయ్యపేట తుక్కాపూర్ సంగయ్యపేట తుక్కాపూర్ పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో తిరిగి గ్రామంలో సమస్యలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రంగంపేట సహకార సంఘం ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, మాజీ సర్పంచ్ రమేష్, బి ఆర్ఎస్ నాయకులు బండి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి మల్లేశం గ్రామస్తులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 111 దరఖాస్తులు

కామారెడ్డి, నవంబర్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను అధికారులకు తెలియజేశారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ , ఏవో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖాధికారులకు అప్పగిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు. ఈ సందర్భంగా అదనపు



కలెక్టర్ రెవెన్యు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తహసిల్దార్లు, శాఖాధికారులు ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఆయాశాఖలకు సంబంధించి ప్రజావాణి దరఖాస్తుల పై ఆరా తీస్తూ దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 111 దరఖాస్తులు ప్రజావాణికి అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేయడమే సాధన సమితి ముఖ్య లక్షణం...

-కన్వీనర్ నవీన్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- నవంబర్ 03:-

42 శాతం బీసీ రిజర్వేషన్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి కన్వీనర్ నవీన్ అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నారు . అందులో భాగంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తలమడుగు మండలంలోని తాసిల్దార్ కి తగు డిమాండ్ల ను ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్లాలని వినతి పత్రాన్ని సాధన సమితి సభ్యులు సోమవారం అందజేశారు. ముఖ్యమైన డిమాండ్స్ బీసీలకు విద్య ఉద్యోగ వ్యాపార వాణిజ్య రాజకీయ రంగాల్లో వారికి తగిన రిజర్వేషన్ల



అమలు చేస్తూ రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో 9 షెడ్యూల్ అమలు చెయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి నైన్త్ షెడ్యూల్ అమలు చేయించే బాధ్యతను తన భుజాలపై వేసుకోవాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం రూ. 20 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించింది. కానీ ఇంతవరకు చెప్పిన హామీలు నిలబెట్టుకోలేదు ఇప్పటివరకు మొత్తం ఆర్థిక అభివృద్ధి కోసం రూ.40 కోట్లు తక్షణమే ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలని బీసీ డిక్లరేషన్లు చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలాల్లో 90% ప్రాతినిధ్యం బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగన్న, నవీన్, రామచందర్, సాయికుమార్, ప్రేమేందర్, మధుకర్, శ్రీనివాస్ తదితరులు.

# ఆర్యవైశ్య స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలి

-ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం ఇచ్చిన ఉప్పల్ చిల్కానగర్ ఆర్యవైశ్య బృందం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక

ఉప్పల్ చిల్కానగర్ సంబంధించి స్మశాన వాటిక సుందరీకరణ మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సోమవారం చిలుక నగర్ ఉప్పల్ ఆర్యవైశ్యులందరూ కలిసి ఉప్పల్ జిహెచ్ఎంసి లో ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అధికారులు సానుకూలంగా స్పందించి




మరమ్మత్తులు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జూలూరు శ్రీధర్ గుప్తా బిక్కిమల్ల సుధాకర్ గుప్తా శ్రీనివాస్ గుప్తా నరేష్ సంతోష్



చంద్రప్రకాష్ శంకర్ పాండురంగయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి







-పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి.

-మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి

ఏటూరునాగారం(ములుగు) నవంబర్3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్::

చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.... 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని,

నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ మాట్లాడుతూ జిల్లాలో 2 రిజర్వాయర్లు,8 పెరినియల్ చెరువులు మరియు 478 సీజనల్ చెరువుల లో ఒక కోటి యాభై ఐదు లక్షల చేప పిల్లల పంపిణీ /విడుదల తేదీ:06.10.2025 నుండి ప్రారంభిస్తున్నాము అని తెలియజేయడం జరిగినది. ఈ సమావేశంలోజిల్లా మత్స్య శాఖ అధికారి తోడేటి సల్మాన్, పాల్గొన్నారు

## సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల ధర్నా



సంగారెడ్డి అక్టోబర్ 03 తెలంగాణ పత్రిక ప్రతినిధి

పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ నారాయణఖేడ్ మండలం ఇంగీర్గా గ్రామ రైతులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాణిక్యం మాట్లాడుతూ, భూములు ఇచ్చిన రైతులకు న్యాయం జరగకుంటే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. భూములు ఇచ్చిన రైతులకు పరిశ్రమల కోసం తీసుకొని వారికి పరిహారం ఇవ్వకుంటే ఎలా ఉంటుందని మాణిక్యం తెలిపారు. ఇలాంటి అప్పుడు ఆందోళన ఉధృతం చేస్తామని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు లేనిచో ప్రతిరోజు కలెక్టరేట్ను ముట్టడించే ప్రయత్నాలు రైతులు చేసేందుకు సన్నద్ధమవుతున్నారని అలాంటి రాకుండా తొందరలో వారి పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను ఉద్యోగ అవకాశాలు కల్పించి ఎవరి పని వారు చేసుకుంటారని ఆయన డిమాండ్ చేశారు.

## సిబ్బందిని నియమించాలని సీఐటీయూ వినతి



లక్షెట్టిపేట, నవంబర్3, తెలంగాణ పత్రిక

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలని సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ ప్రజావాణిలో తహసిల్దార్ దిలీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం నూతన భవనం నిర్మించిందని ఈ ఆసుపత్రికి లక్షెట్టిపేట, దండేపల్లి,జన్నారం, మూడు మండలాల నుంచి ప్రజలు వైద్యం కొరకు నిత్యం వస్తుంటారని పేర్కొన్నారు.కానీ వైద్యులు, సిబ్బంది కొరత ఉండటం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని, నియోజకవర్గ ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, జిల్లా డిఎంహెచ్ఓ, డిసిహెచ్, ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అడ్లూరి అక్షయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 3 ( తెలంగాణ పత్రిక).



బిఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్ధిపేటశాసనసభ్యులు,ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల కాలంలో పరమాపదించగా, ఆదివారం వీణవంక మండల మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుకా తిరుపతి రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్ లోని వారి నివాసంలో పరామర్శించి, వారి తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ప్రమాదాలకు నెలవైన యావర్ రోడ్డును విస్తరించాలి

-ప్రజావాణిలో ప్రజా సేవా సంఘం వినతి




జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) నవంబర్ 3

జగిత్యాల పట్టణంలో ప్రమాదాలకు నెలవైన యావర్ రోడ్డు విస్తరణ లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందించామని జగిత్యాల పట్టణ అభివృద్ధి ప్రజా సేవా సంఘం అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సూరజ్ శివ శంకర్ ఆధ్వర్యంలో సభ్యులందరూ కలిసి ప్రజావాణిలో కలెక్టర్ వద్దకు వెళ్లి జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు గల యావర్ రోడ్డు విస్తరించాలి లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ వినతి పత్రం అందించారు. రోడ్డు నిత్యము రద్దీగా ఉండి పలు వాహనాలు రాకపోకల వల్ల ప్రమాదాలు జరిగి చాలామంది గాయపడటమే కాక మరణించుట జరుగుచున్నది అని కావున తక్షణమే యావరోడ్ విస్తరించాలని కోరినామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, చట్ట రాజేశ్వర్, వెంకటాద్రి, ఇరుగుల మల్లయ్య, ప్రభాకర్, రమేష్, అంజయ్య, నరేష్, పడాల శ్రీనివాస్, చిట్టి, సల్లూరి రాజు, చెట్టు రాజేశ్వర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5న సూపర్‌మూన్..

-ప్రకాశవంతంగా పెద్దగా చంద్రుడు



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 03:

నవంబర్ 5న సూపర్‌మూన్.. మరింత ప్రకాశవంతంగా పెద్దగానవంబర్ 5వ తేదీ బుధవారం రాత్రి,ఈ సంవత్సరంలో భూమికి అత్యంత దగ్గరగా వచ్చే సూపర్‌మూన్ ఏర్పడనుంది. ఈ సమయంలో చంద్రుడు కొంచెం పెద్దదిగా 30% వరకు ప్రకాశవంతంగా కనిపిస్తాడు. నాసా ప్రకారం,ఇది ఈ ఏడాది వచ్చే 3 సూపర్‌మూన్‌లలో రెండవది. చంద్రుడు భూమికి 3,57,000 కిలోమీటర్ల దూరంలో ఉంటాడు. స్పష్టమైన ఆకాశం ఉంటే, ప్రత్యేక పరికరాలు లేకుండానే దీనిని వీక్షించవచ్చు. డిసెంబర్‌లో మరో సూపర్‌మూన్ ఏర్పడనుంది..

## నేడు విద్యుత్తు సరఫరా లో అంతరాయం




ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 03:

నేడు అనగా (04.11.2025) తిమ్మరావుపేట సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా రాయమధరం బురదరరాఘవపురం, కె ఆర్ పి తండ, పీ కే బంజారా, పీపీ తండ, గ్రామాలలో తిమ్మరావుపేట ఎర్రబోడుతండా, సూర్యాతండ, మర్సకుంట,ములపోచరం,రంగాపురం, ఉదయం 10 నుండి 14గం వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య మరియు వ్యవసాయ వినియోగదారులు సహకరిచగలరు అని విద్యుత్ అధికారి అసిస్టెంట్ ఇంజనీర్ హెూమాకాంత్ తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీడీవో



కామారెడ్డి, నవంబర్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఈవో యాదగిరి లుభూమి పూజ చేశారుఈవో యాదగిరి పత్రాలు అందజేశారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు అనంత రెడ్డి పట్టణ అధ్యక్షులు సీతారాం మధుగ మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్ ఏఎంసీ డైరెక్టర్ కదిరేగోపాల్ రెడ్డి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు శమీ గారు మరియు కలీం నహీమ్ నరేష్ వకీల్ శంకర్ బొగ్గ అర్జున్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం పరమేశ్వర్ రెడ్డి ప్రచారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రెహమత్ నగర్ తదితర ప్రాంతాల్లో పరమేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని పరమేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్ జమీలా బేగం పర్వతాలు,నూతుల కంటి రాజు ముత్యాల బాబు,బాలరాజ్ ఫసి దుద్దీన్,మనోహర్,ఉపేందర్ రెడ్డి,జానీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీమత్స్యగిరి గుట్టపై ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వాణ

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

-పది లక్షల నిధులు కేటాయించి ఘాటు రోడ్డు కు శంకుస్థాపన.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 3.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ఇష్ట దైవం పుణ్యక్షేత్రము శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గుట్టపైన స్వామివారి అమ్మవార్ల బ్రహ్మోత్సవాల లో భాగంగా కమనీయమైన కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాలతో వేదమంత్రాల ఉచ్చరణతో పండితుల ద్వారా నిర్వహించినారు. గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి సమక్షంలో ధర్మకర్తల ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించినారు.కల్యాణ మహోత్సవానికి బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు



స్వీకరించి ప్రత్యేక పూజలు చేసినారు. ఎంపీ నిధులు నుండి పది లక్షల రూపాయలు ఘాటు రోడ్డు సిసి రోడ్డుకు కేటాయించి భూమి పూజ శంకుస్థాపన చేసినారు.కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం పాలకవర్గం సభ్యులు ఏర్పాటు చేసినారు. చైర్మన్ ధర్మకర్తలు మీడియాతో మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి ఎవరైనా దాతలు ఉంటే విరాళం అందజేయవచ్చునని. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దేవస్థానం గుడిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భక్తులకు అన్ని రకాలు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మిరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి ఆలయ ధర్మకర్తలు ఈతాప రాములు బండిరవి కొడితల నాగరాజు రేఖల ప్రభాకర్ జక్కల కేతమ్మ మైసొల్లా వెంకటేశం కొమిరే బాలేశ్వర్ కందుల శ్రీను గుండు జగన్మోహన్ రెడ్డి అంబాల ఉషయ్య స్థానిక మండల నాయకులు మాజీ ఎంపీపీ నూతి రమేష్ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ సామ రామిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ తుమ్మల శ్రీనివాస్ జక్కుజంగారెడ్డి ఐటీపాముల రవీందర్ సిలుముల సత్తిరెడ్డి మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య భక్తిని సహదేవ్ కాసుల వెంకన్న మైసొల్ల ప్రవీణ్ మరియు ఆర్డిఓ శేఖర్ రెడ్డి ఎమ్మార్వో దశరథ ఎమ్మార్వో సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవంలో భగవంతుని ఆశీస్సులు పొందినారు.

# మాజీ కార్పొరేటర్ అట్లూరి విజయలక్ష్మిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక

సోమాజి గూడ మాజీ కార్పొరేట్ అట్లూరి విజయలక్ష్మిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన విజయ లక్ష్మిసునితమ్మ విజయానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్



దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు



సాయి జెన్ శేఖర్ పిల్లి నాగరాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీల రిజర్వేషన్ల కోసం అందరూ ఐక్యం కావాలి

-ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి

నవంబర్ 3 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల తహసిల్దార్ కు 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు ఆధ్వర్యంలో మాజీ జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు డా"విశారదన్ మహారాజ్ బాలరాజు గౌడ్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలం తహసిల్దార్ కు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యొక్క రిజర్వేషన్లను బీసీలకు



అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద పార్లమెంట్లో ఒత్తిడి చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిరసనలు రిలే నిరాహార దీక్షలు ఆమరణ నిరాహార దీక్షలు పెద్ద ఎత్తున రాష్ట్ర రోకోలు ధర్నా కార్యక్రమాలు ఉంటాయి. ఈ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి పెద్ద ఎత్తున ఈ తెలంగాణ రాష్ట్రంలో పోరాటం చేస్తుందని దీనికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలు కలిసి ఎస్సీ ఎస్టీలు మద్దతుతో ఈ యొక్క ఉద్యమం కొనసాగుతుందని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ నాయకులు పొదకంటి రాంబాబు,బండి నాగేశ్వరరావు గౌడ్, లింగన బోయిన లక్ష్మణ్ ముదిరాజ్, దావా ముత్యాలరావు, గుణగంటి రామారావు,నరేష్ ముదిరాజ్,సంగమేశ్వరరావు సోమరాజు,కత్తి నెహ్రూ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రంలో పుట్టినరోజు వేడుక

(తెలంగాణ పత్రిక నవంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సహకార్ నగర్ లోని గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రం ప్రాంగణం శుభపర్వదిన సందర్భంగా ఆనందోత్సాహాలతో మార్మోగింది. బీరెల్లి జాని రెడ్డి స్వప్న దంపతుల పుత్రుడు బిరెల్లి సూచిత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఈ కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సూచిత్ పుట్టినరోజు కేక్ కట్ చేసి అక్కడ ఉన్న ప్రత్యేక పిల్లలందరికీ పంచిపెట్టారు. పిల్లలతో కలిసి నవ్వులు ఆనందాలు పంచుకుంటూ కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఈ వేడుకను మరింత మధురంగా మార్చారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించి పిల్లలందరికీ ఆహారం వడ్డించారు. దివ్యంగా సేవతో, మంచితనంతో ఇలా జరుపుకునే పుట్టినరోజులు సమాజంలో మానవతా



విలువలను మరింతగా విస్తరింపజేస్తాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో కేంద్రం డైరెక్టర్ లక్ష్మీనారాయణ నందిని మేడం, కరాటే వేణు, నలబోలు జనార్దన్ రెడ్డి, సూర్యకళ, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నలబోలు సౌమ్య రెడ్డి, నలబోలు విహాన రెడ్డి, బీరెల్లి జాని రెడ్డి, స్వప్న, సూచిత్, నిహార్ మరియు పలువురు సన్నిహితులు పాల్గొన్నారు. సూచిత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాగే



మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు రావాలని పలువురు ఆకాంక్షించారు.ప్రత్యేక పిల్లలతో కలిసి సేవ -పంచుకోవడం - ఆనందం అనే మూడు విలువలను ప్రతిబింబిస్తూ సాగిన ఈ పుట్టినరోజు వేడుక, పాల్గొన్న ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా స్ఫూర్తిదాయకంగా జరిగింది.

# ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన ప్రజా ప్రతినిధులు

-కుంటుపడిన పలు అభివృద్ధి పనులు

-అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా

-ఎంపీ రఘునందన్ రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,02 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం వ్యాప్తంగా ఏ లాంటి అభివృద్ధి పనులకు నోచుకోకుండా ఏడిసా గొంగడి అక్కడే ఉన్నట్లుగా అభివృద్ధి పనులు కుంటూ పడుతున్నాయి అని ఎంపీ రఘునందన్ రావు ను సోమవారం వెల్దుర్తి మండల ప్రజా ప్రతినిధులు మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ సర్పంచి గన్నవరం మోహన్ రెడ్డి, మాజీ



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, శాకారం శ్రీనివాస్ గౌడ్ అరికల వెంకటేశం, కమ్మరి శ్రావణ్ మరికొంతమంది వెల్దుర్తిలో పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయనకు వినిపించడం జరిగిందన్నారు. మండల కేంద్రం నుండి మెదక్ వరకు 24 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారి ఎన్నో యాక్సిడెంట్లు గురవుతున్నారని వెంటనే డబ్బులు రోడ్డును నిర్మించాలని విన్నవించామన్నారు. వెంటనే స్పందించి ఎంపీ రఘునందన్ రావు ఈనెల 11 తర్వాత మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి రోడ్డు నిర్మించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు కట్టపై కానిస్టేబుల్ ఆత్మహత్య



సంగారెడ్డి నవంబర్ 03 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సందీప్, మహబూబ్ సాగర్ చెరువు కట్టపై రివాల్ వారితో కాల్చుకొని సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కల్లేరు గ్రామానికి చెందిన సందీప్ ఏడాది కాలంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నాడు. ఏమి కారణాలు తెలియ రాలేదు, సమాచారం అందిన వెంటనే సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# కొల్లూరు డబుల్ బెడ్‌రూం కాలనీలో మంత్రుల పర్యటన







**-రూ. 7.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**-వీఎస్‌టీ ఇండస్ట్రీస్ నిధులతో రూ.4 కోట్ల పాఠశాల భవనం - పార్కు, స్మశాన వాటికకు శంకుస్థాపనలు**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 3 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు 2BHK కాలనీని రాష్ట్రంలో ఆదర్శ కాలనీలలో ఒకటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, వివిఎస్‌టి కంపెనీ సిఎస్‌ఆర్ నిధులతో రూ.8 కోట్ల వ్యయంతో 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడీ కేంద్రం నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ (వైద్య ఆరోగ్య శాఖ), గృహనిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ శంకుస్థాపన చేశారు.

**"ప్రతి కుటుంబానికి సౌకర్యవంతమైన జీవనం కల్పించడమే లక్ష్యం" - మంత్రి పొంగులేటి**

కొల్లూరు కాలనీలో సుమారు 15 వేల కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. కాలనీలో ప్రహరీ గోడ, క్రీడామైదానం, బస్సు సౌకర్యాలు త్వరలో అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వారంలోనే పోలీస్ అవుట్‌పోస్ట్, పనిచేయని సీసీ కెమెరాల మరమ్మత్తు, మరియు ఈనెల 10 నుండి సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

**"సంక్రాంతికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం" - మంత్రి దామోదర్ రాజనర్సింహ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

కొల్లూరు కాలనీలో 6 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంక్రాంతి నాటికి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. "మీ ఇంటి ముంగిట్లోనే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి" అని చెప్పారు.

"ఇళ్లు అమ్ముకోవద్దు - భవిష్యత్తులో విలువలు పెరుగుతాయి"- గౌతమ్, ఎండి కొల్లూరు 2BHK లబ్ధిదారులు తొందరపడి ఇళ్లు అమ్ముకోవద్దని గృహనిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ విజ్ఞప్తి చేశారు. "ప్రభుత్వం మౌలిక వసతులపై భారీగా నిధులు వెచ్చిస్తోంది. భవిష్యత్తులో ఈ కాలనీ అభివృద్ధి చెందుతుంది. ఇప్పుడు అమ్ముకుంటే నష్టమే" అని హెచ్చరించారు.

**"పటిష్ట ప్రణాళికతో ముందుకు" - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

కొల్లూరు కాలనీ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సిఎస్‌ఆర్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులతో విద్య, వైద్య, రవాణా, భద్రత రంగాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. పాఠశాలలు, అంగన్వాడీలు, పోలీస్ అవుట్‌పోస్ట్, సీసీ కెమెరాలు, బస్సు సర్వీసులు ం అన్ని సదుపాయాలు త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గృహనిర్మాణ సంస్థ ఎండి గౌతమ్, వివిఎస్‌టి కంపెనీ ప్రతినిధులు, రెవెన్యూ, ఆరోగ్య, గృహనిర్మాణ శాఖ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

దేవరుప్పుల, నవంబర్ 3 తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి విఫలమైందని బిజెపి జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బసవ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి అందులో నాలుగు కూడా అమలుపరచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుసినప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయన్నారు. కనీసం మౌలిక సదుపాయాల కూడా నిధులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. స్థానిక సమస్యలపై బీజేపీ చేపట్టే దీక్షను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడి ప్రజలు నిత్యం సమస్యలతో



బాధపడుతున్నారన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్ళు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే అధికారులను క్షేత్ర స్థాయి కి పంపి పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్రంగా నష్ట పోయిన రైతులకు ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని బీజేపీ పట్ల సానుకూల దృక్పథం తో ఉండే విధంగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల ఆరో తేదీన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ నేతృత్వంలో 24గంటల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాసాని సత్తయ్య యాదవ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజు ,యువ నాయకులు అన్వేష్ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి 15వ తేదీన స్పెషల్ లోక అదాలత్ నిర్వహించాలి జిల్లా న్యాయమూర్తి భవాని చంద్ర

సంగారెడ్డి సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక ప్రతినిధి....

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర గారు ఈరోజు న్యాయవాదులతో ఈ నేల 15 వ తేది నా స్పెషల్ లోకదలత్ సందర్భం గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు న్యాయమూర్తి గారు మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ




కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. మరియు న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్ నీ విజయవంతం చేయాలనీ, కక్షి దారులకు పెద్ద మొత్తం లో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తేలిపారు. ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి.భవాని చంద్ర గారు ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య గారు, జూనియర్ సివిల్ జడ్జిలు శ్రీమతి.ఆర్. అనిత గారు, శ్రీమతి కె. ధన లక్ష్మి గారు, శ్రీమతి దుర్గా రాణి గారు ,బార్ ప్రెసిడెంట్ శ్రీ.విష్ణు వర్ధన్ రెడ్డి గారు,సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# బీసీలను అనగదొక్కడానికి రిజర్వేషన్లను అడ్డగిస్తున్నారు

**-బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు చిరంజీవిలు**

కామారెడ్డి, నవంబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాజకీయ పార్టీలు బీసీలను చిన్నచూపు చూస్తున్నాయని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కలెక్టర్ చిరంజీవులు అన్నారు. కామారెడ్డి పట్టణంలోనిరోడ్డు భవనాల అతిథి గృహంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకామారెడ్డిలో ఈ నెల 15న బీసీ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్




ప్రకటించిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పడంతో పాటు ఇతర హామీలను కూడా ఇచ్చిందన్నారు. ఆ హామీల అమలు ఎందుకు చేయలేకపోతున్నారో సదస్సు ద్వారా ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కొడంగల్లో ముగింపు సదస్సు నిర్వహిస్తామని చెప్పారు. హైదరాబాద్లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం తేవడానికి ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ సాధన సమితి ఏ రాజకీయ పార్టీకి చెందినది కాదని చిరంజీవులు స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ పార్టీలకు స్థానం లేదని పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుతో 25 వేల మంది రాజకీయాల్లోకి వచ్చే అవకాశం కలుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మల్లన్న ఆలయంలో కార్తీకమాస పూజలు భక్తుల అన్నదానం



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,02 (తెలంగాణ పత్రిక):

మండలంలోని బస్వపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన మల్లికార్జున ఆలయంలో నిత్యం కార్తీక మాస పూజలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. స్వయంభు లింగం గావెలిసిన ఆలయంలో సోమవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని గణేష్ గుప్త తన్నీరు ఆంజనేయులు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని చౌరస్తాకు తరలించాలి



ముధోల్, నవంబర్ 3(తెలంగాణ పత్రిక ):

మండల కేంద్రమైన ముధోల్లోని బైంసా- బాసర జాతీయ రహదారి విస్తరణ సమయంలో ప్రస్తుతం ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సెంట్రల్ డివైడర్ ఎక్స్ రోడ్డుకు తరలించాలని విగ్రహ కమిటీ, అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులు, మాట్లాడుతూ ముధోల్ జాతీయ రహదారి చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ముధోల్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజున ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత పుట్టినరోజును సైతం అక్కడే జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. గత 50 సంవత్సరాల నుండి విగ్రహం అక్కడే ఉంది కాబట్టి విగ్రహాన్ని సెంట్రల్ డివైడర్ ఎక్స్ రోడ్ కు తరలించాలని కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లాలో రేపటి నుంచి పోలీస్ పోలీస్ యాక్ట్ అమలు

**-మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,02 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 3 నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ -1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## పాదయాత్ర భక్తులకు పండ్లు, పాలు పంపిణీ



వాంకిడి, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):- వాంకిడి మండలంలోని కోమటిగూడ గ్రామ శన్విక ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో సోమవారం కానర్గాం గ్రామంలో భక్తులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. సిర్పూర్ మండలం టోంకిని హనుమాన్ ఆలయానికి 24వ పాదయాత్రలో పాల్గొంటున్న హనుమాన్ భక్తులకు ఈ సేవ అందించారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పాదయాత్రగా ఆలయానికి చేరుకుంటారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. హనుమాన్ ఆలయానికి పాదయాత్ర చేయడం వలన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఈ పాదయాత్రలో యువతీ, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో భక్తులు నినాదాలు చేస్తూ ఆలయానికి తరలివెళ్లారు.

## ఖమ్మం జిల్లా ఎస్ జిఎఫ్ అండర్ - 17 కబడ్డీ టైటిల్ గెలుచుకున్న కొణిజర్ల టీం



నవంబర్ 3 కొణిజర్ల (తెలంగాణ పత్రిక) ఖమ్మం నగరం. సర్దార్ పటేల్ స్టేడియంలో ఎస్ జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్ - 17 కబడ్డీ 22 మండలాల క్రీడా జట్టులు పాల్గొనగా అందులో తనికెళ్ళలోని మహాత్మారావు జ్యోతిరావు పూలే పాఠశాల(ఎంజెపి) విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లా అండర్ - 17 కబడ్డీ టైటిల్ దక్కించుకున్నారు. రేపు కొత్తగూడెంలో జరిగే ఉమ్మడి జిల్లాల కబడ్డీ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బి. జగన్,టి.వేణు,శివశంకర్, గురు ప్రకాష్,అష్రాఫ్,అసాద్,వరుణ్ తదితరులను పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత్ కుమార్, ఏటిపి రెడ్డి, భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయుడు తప్పెట భాస్కర్ పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

దేవరుప్పుల, నవంబర్ 3 తెలంగాణ పత్రిక): మండల కేంద్రానికి చెందిన చిట్టబోయిన మహంకాళి అనే అనే వ్యక్తి సోమవారం ఉదయం తన వ్యవసాయ భావి వద్దకు వెళ్తానని ఇంటి వద్ద చెప్పి వెళ్లి బావిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు లాగే తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన మహంకాళి మరో రైతు అంజయ్య బావిలో



పూరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు ఆయన వెల్లడించారు. మహంకాళి కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన వివరించారు. కుటుంబ కలహాలతోనే మహంకాళి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఆయన పేర్కొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ కి సత్కారం

( తెలంగాణ పత్రిక ప్రతినిధి) అనకాపల్లి జిల్లాలో వాసవి క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే విధంగా సీనియర్ జర్నలిస్టు పుట్టా శ్రీనివాసరావు తమకు ఎంతో సహకారం అందిస్తున్నారని జిల్లా గవర్నర్ కే పూర్ణిమ కొనియాడారు. అనకాపల్లిలో జరిగిన వాసవి క్లబ్ డిస్కాన్ లో ఆమె ఈ విషయాన్ని ప్రకటిస్తూ జిల్లా తరఫున ఆయన్ని ఘనంగా సత్కరించారు.




అంతకుముందు అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ కూడా వి సి ఐ తరఫున కూడా ఘనంగా సత్కరించి జ్ఞాపిక సర్టిఫికెట్ అందజేశారు. అలాగే జిల్లాలో గల జర్నలిస్టులు పి రాజా, జె అచ్యుతరావు, కే శ్రీనివాస్, సాంబశివ, రవి శేఖర్ తదితరులను కూడా సత్కరించారు. రాష్ట్రంలో గల ఆర్యవైశ్య జర్నలిస్టులకు కూడా విసిఐ తగిన గుర్తింపు ఇస్తుందని ఐఎన్పి చెప్పారు.

## మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరించిన

-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,02 (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ కి తెలియజేశారు. మొత్తం 13 ఫిర్యాదులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి. చట్టబద్ధ మార్గంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. ప్రజల భద్రత, శాంతి కాపాడటం మరియు వారితో మరింత దగ్గరగా ఉండటం ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వేగవంతంగా పరిష్కరిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటికి జారిమానా వేసిన విద్యుత్ శాఖ

-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితుడు

కామారెడ్డి, నవంబర్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇందిరమ్మ ఇంటికి నిర్మించుకుంటే ఆ ఇంటికి ఫైన్ కట్టాలని పేర్కొంటూ విద్యుత్శాఖ నోటీసు పంపింది. దీంతో అవాక్కయిన బాధితుడు కామారెడ్డి కలెక్టరేట్లో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారంగాంధారి మండలం ముదెల్లి గ్రామానికి చెందిన వడ్నాల హన్మాండ్లు అతని భార్య నిరీష పేరున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగాపాత ఇంటిని కూల్చేసి కొత్త ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఇప్పటికే స్లాబ్ లెవల్ వరకు ఇల్లు పూర్తి కాగా రెండు బిల్లులు కూడా వచ్చాయి. నెల రోజుల



క్రితం గ్రామానికి వచ్చిన విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు హన్మాండ్లు ఇంటికి వచ్చారు. ఇంటి నిర్మాణానికి అక్రమంగా విద్యుత్ వాడుకుంటున్నారని కేసు నమోదు చేస్తామని చెప్పారు. పాత ఇంటికి తన తల్లి సత్తవ్వ పేరున ఉన్న విద్యుత్ మీటర్ను ఇందిరమ్మ ఇంటికి బిగించి విద్యుత్ వాడుకుంటున్నానని బాధితుడు తెలిపాడు. అయితే ఆ మీటర్ చెల్లదని, కేటగిరీ-2 కింద కొత్త మీటర్ తీసుకోవాలని లేకపోతే తమకు రూ.10వేలు ఇస్తే కేసు లేకుండా చూస్తామని విద్యుత్ సిబ్బంది చెప్పారని బాధితుడు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటికి ఉచిత మీటర్ ఉంటుందని చెప్పి.

## ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు లంకల దీపక్ రెడ్డి

- దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి

గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 3 జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా షేక్ పేట్ డివిజన్ లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కీ మద్దతుగా నిర్వహించిన మహా పాదయాత్ర లో రామగుండం నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీమతి కందుల సంధ్యా రాణి , రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రాధాకృష్ణ యాదవ్ , జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ ముకేష్ గౌడ్ ,నాంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ కేశవ్ తో కలిసి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.ఆప్యాయత పలంకరింపులతో ప్రజలు ఘనస్వాగతం పలకగా.వారి సమస్యలు తెలుసుకుంటూ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను వివరిస్తూ పాదయాత్ర సాగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పట్టకుండా కేవలం అవకాశవాద రాజకీయాలతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎలా మజ్లిస్ నాయకత్వానికి సాగిలా పడుతున్నారో వివరించాను.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనీ కూడా చేయలేదనీ అన్నారు, ఆరు గ్యారెంటీ లు అని గద్దెనెక్కిన కాంగ్రెస్ ను గద్దె దించాలని ప్రజలను కోరారు. పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ ది కూడా అదే పరిస్థితి అని ఆరోపించారు. హైడ్రా పేరుతో



పేదల ఇండ్లు కూల్చి వేసి నానా ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. తులం బంగారం అని గ్యారంటీ కార్డులు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా, ప్రజల మెడలో ఉన్న గొలుసు కూడా లాక్కుంటున్నారు. ఫ్రీ బస్ అని చెప్పి భార్యకు ఉచితం ఇచ్చి, భర్త నుంచి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారు.రేవంత్ రెడ్డి కి పదవి ఇచ్చింది ప్రజలు కానీ ఆయన ప్రజా సేవను మరిచి రాజులా ఫీలవుతున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ అహంకారానికి చెక్ పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారు, పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో బలహీన వర్గాలపై జులుం చూపిస్తున్నారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదు అన్ని అన్నారు.420 హామీలు ఇచ్చి మోసం చేశారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్లు కాగితాలకే పరిమితమయ్యాయి. రేవంత్ రెడ్డి ప్రజల సొమ్మును ధర్మకర్త సొత్తుగా భావిస్తున్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారు. ఈసారి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ మోసాలకు గట్టి సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎలప్పుడూ సిద్ధంగా ఉండే బీజేపీ పార్టీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి ని నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశాను.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వరలక్ష్మి ధీరజ్,తిరుపతి, రంగస్వామి , ప్రసాద్, మురుగ,రాజు, యాదయ్య, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ ముఖ్య సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు , స్థానిక నేతలు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ రైతులు ఎవ్వరు అధైర్యపడొద్దు

-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డి ,నవంబర్ 3, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి) కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం లోగల రైతులెవ్వరు ఐధైర్య పడవద్దని రైతుల సమస్యలు పరిష్కరించుటకు తాను ముఖ్యమంత్రి మంత్రులతో చర్చిస్తున్నానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రైతులకు భీమా వ్యక్తం చేశారు. లింగంపేట మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వద్ద పొలాల్లో కృషి చేస్తున్న మహిళా రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు



మొన్నటి వర్షాల వల్ల ధాన్యం తడిసిందని ఎమ్మెల్యే కి వివరించారు. దీనిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందిస్తూ, రైతులు ఎవ్వరు అధైర్యపడొద్దు, ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది" అని రైతాంగానికి భరోసా ఇచ్చారు. అలాగే, రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వ్యక్తిగతంగా కలిసి, ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతానని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు కష్టపడి పండించిన పంటకు న్యాయం జరిగే వరకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు.

## భక్త జనులతో కిటకిటలాడిన శివాలయాలు

-శివనామస్మరణతో శివ ప్రాంగణాలు

( తెలంగాణ పత్రిక ప్రతినిధి) కార్తీక మాసం రెండో వారం సోమవారం శివాలయాలని శివనామస్మరంతో మారుమోగయి. భక్తులతో ఆలయాలను కిటకిటలాడాయి. ఈ సందర్భంగా చోడవరంలో గల స్వైమ్భు గౌరీశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు తాకిడి కనిపించింది. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు నేపథ్యంలో శివాలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులను క్రమ పద్ధతిలో స్వామివారి దర్శనానికి పంపించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



అభిషేకాలు కుంకుమ పూజలు దీపారాధన వంటి కార్యక్రమాలను ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో అచిక బృందం నిర్వహించింది. దేవదాయశాఖ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధన కార్యక్రమాలు ధ్వజస్తంభం పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదల స్వీకరించారు. అలాగే మండలంలో గల గోవాడ వెంకన్నపాలెం రాయపరాజుపేట గవరవరం గౌరీపట్నం ముద్దుర్తి తదితర గ్రామాల్లో గల శివాలయాల్లో కార్తీక మాస రెండవ వారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఉత్తర వాహినిగా పేరుందిన ముదుర్తి సంగమేశ్వర స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పలుచోట్ల కార్తీక వన సమారాధన కార్యక్రమాలను కూడా నిర్వహించుకున్నారు.